IYYALATELANGANA

# ఇయ్యాల తెలంగాణ

మన భాష – మన యాస

iyyalatelangana.com facebook.com/iyyalatelangana twitter.com/iyyalatelangana printerest./iyyalatelangana

హైదరాబాద్ | శనివారం 18-10-2025 | సంపుటి :10 | సంచిక :120 | పేజీలు 8 | వెల. రూ॥ 4 /-

## తెలంగాణ రైజింగ్ విజన్ అమలులో విద్యుత్ శాఖ కీలకం:డిప్యూటీ సీఎం




హైదరాబాద్,అక్టోబర్17:తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర. డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు.పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా ఇన్ ఫ్రా పెంచుకోవాలిసోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు.ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రతిపాదనలు సిద్ధం చేయండి.డయల్ 1912 ప్రతిష్టాత్మకమైనది పరీక్షించేందుకు నేనే స్వయంగా ఫోన్ చేస్తా.విద్యుత్ సిబ్బందికి ప్రత్యేక యూనిఫామ్.ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ పని తీరుపై సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ×డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూవిద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అందిన ప్రతి సలహా నోట్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్టడీ చేసి ప్రతిపాదనలు తయారు చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న పారిశ్రామిక అవసరాల దృష్ట్యా రెండు 400 కేవి సబ్ స్టేషన్ లను మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 5 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, ప్రతి యంగ్ ఇండియా స్కూల్ ఒక గ్రామం తలపిస్తుందని, కొత్త పారిశ్రామిక పార్కులను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని, వీటిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ పంపిణీ, రవాణా వ్యవస్థ బలోపేతం చేయాలని అన్నారు.విద్యుత్ స్తంభాలు, వైర్లు లూజుగా ఉండటం వల్ల ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని, పొలం బాట కార్యక్రమం కింద ప్రతివారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ నివారణ చర్యలు కట్టుదిట్టంగా చేపట్టాలని డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వరదల, వర్షాల సమయంలో నీటిలోనే వెళ్లి మన విద్యుత్ సిబ్బంది పనిచేసి రికార్డు సమయంలో విద్యుత్ పునరుద్ధరణ చేస్తున్నారని అన్నారు.ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సిబ్బంది కృషి ఫలితాన్ని కొద్దిమంది తమ స్వార్థం కోసం చెడగొట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అధికారులు, సిబ్బంది సంయుక్తంగా పని చేస్తూ విద్యుత్ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. గతంలో సంవత్సరాలుగా పదోన్నతులు, బదిలీలు జరగలేదని, మన ప్రజా ప్రభుత్వంలో పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా జరిగాయని, ఇటీవల డైరెక్టర్ల నియామకం కూడా చేశామని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.లైన్ మెన్ నుంచి సీఎండి వరకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తే మంచి ఫలితాలు మన విద్యుత్ శాఖ సాధిస్తుందని అన్నారు. ఎన్.పి.డి.సి.ఎల్. సిబ్బందికి యూనిఫామ్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. 1912 నెంబర్ ను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారం కావాలని అన్నారు. డయల్ 1912 కు తానే స్వయంగా ఫోన్ చేసి పరీక్షిస్తానని డిప్యూటీ సీఎం అన్నారు. గృహ వినియోగదారులకు సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు రావద్దని, వ్యవసాయ విద్యుత్ నూతన కనెక్షన్ దరఖాస్తులను త్వరగా మంజూరు చేయాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నీటి పారుదల మేజర్ కాల్వలు, భూముల వద్ద సోలార్ విద్యుత్ ప్యానల్స్, మీడియం ప్రాజెక్టుల వద్ద ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. దేవాదాయ భూములలో కూడా సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచడం వల్ల తక్కువ ధరకు సరఫరా చేయవచ్చని తెలిపారు.పైలెట్ ప్రాజెక్టు క్రింద మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాలోని కొన్ని గ్రామాలలో పూర్తి స్థాయి సోలార్ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యవసాయానికి కూడా ఆసక్తి గల వారికి సోలార్ విద్యుత్ పంపు సెట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు.గృహజ్యోతి లబ్దిదారులకు జీరో బిల్లు అందిస్తూ ప్రభుత్వం నెలకు ఆ కుటుంబానికి ఎంత బిల్లు ప్రభుత్వం చెల్లిస్తుందో తెలియజేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎన్.పి.డి.సి.ఎల్. సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ గత సమ్మర్ లో మనకు ఎక్కడా ఇబ్బంది రాలేదని, రాబోయే వేసవి కాలం కోసం ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా సబ్ స్టేషన్ దెబ్బతింటే సత్వరమే ఇతర సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరిగేలా వ్యవస్థ 90 శాతం పైగా ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.ఎమర్జెన్సీ వాహనాలను అన్ని పరికరాలతో అందుబాటులో పెట్టుకున్నామని, వీటికి జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతివారం పొలంబాట నిర్వహించి లూజు వైర్ల సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. గృహజ్యోతి పథకం క్రింద రెండు ఉమ్మడి జిల్లాలలో దాదాపు 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 వేల కోట్ల రూపాయలను డిస్కంలకు ప్రభుత్వం గృహ జ్యోతి క్రింద విడుదల చేస్తున్నదని అన్నారు. 54 కోట్లు ఖర్చుపెట్టి ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.విద్యుత్ సిబ్బందికి కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించామని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ ఎదగాలనే విజన్ తో మనం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నామని, దీనిలో విద్యుత్ సంబంధిత ఇన్ ఫ్రా పెంచడం చాలా కీలకమని అన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డైరెక్టర్ లు వి. మోహన్ రావు, వి. తిరుపతి రెడ్డి, టి. మధుసూదన్, సి. ప్రభాకర్, సిఈలు టి. సదర్ లాల్, కె. తిరుమల్ రావు, రాజు చౌహాన్, ఆర్ చరందాస్, ఉమ్మడి జిల్లా ఎస్.ఈ. లు, డి.ఈ. లు, ఏ.డీ.ఇ. లు, అధికారులు పాల్గొన్నారు.

## పత్తి ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే టాప్

హైదరాబాద్, అక్టోబర్ 17: కేంద్ర ప్రభుత్వం పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో వరితో పాటు అత్యధికంగా సాగవుతున్న పంట పత్తి అని.. రాష్ట్రంలో 45లక్షల ఎకరాల్లో పత్తి సాగు అవుతోందని తెలిపారు. 22 లక్షలకు పైగా రైతులు పత్తిని పండిస్తున్నారన్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందన్నారు. పత్తి రైతులు



దళారుల చేతిలో పడి మోసపోవద్దని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చివరి క్వింటాల్ వరకు కొనుగోలు చేస్తుందని ప్రకటించారు.క్వింటాల్ పత్తి రూ.8,110 ధరకు సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. తెలంగాణలో పత్తి సాగు ఉత్పత్తి పెరుగుతోందని.. పత్తి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ముందు ఉందన్నారు. కొనుగోలు కేంద్రాలను మరో 12పెంచామని.. మొత్తం 122 కొనుగోలు కేంద్రాలు పని చేస్తున్నాయని తెలిపారు కేంద్రమంత్రి. పత్తి సాగు ఉత్పత్తిలో సంస్కరణలు తీసుకువస్తున్నామన్నారు. తొమ్మిది ప్రాంతీయ భాషల్లో పత్తి సాగుకు సంబంధించి కిసాన్ యాప్‌ను తీసుకొచ్చామని.. యాప్‌లో రైతులు నమోదు చేసుకుంటే.. స్లాట్ ద్వారా పత్తిని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చని అన్నారు. పత్తి శుద్ధి, రవాణా కోసం జిన్నింగ్ మిల్లులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. హై డెన్సిటీ ప్లాంటేషన్ వల్ల పంట దిగుబడి డబుల్ అవుతుందని తెలిపారు. మహారాష్ట్ర అకోలా ప్రాంత ప్రజలు హై డెన్సిటీ ప్లాంటేషన్ చేస్తున్నారని.. హై డెన్సిటీ ప్లాంటేషన్‌పై అవగాహన కోసం అవసరమైతే రైతులను మహారాష్ట్రకు తీసుకెళ్తామని చెప్పారు.వచ్చే ఏడాది నుంచి మన రైతులు హై డెన్సిటీ ప్లాంటేషన్ చేసేలా పని చేస్తామన్నారు. కిసాన్ యాప్ దీపావళి నుంచి అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

## నితీష్‌తో అమిత్‌షా భేటీ..

### మొదటి విడత నామినేషన్లకు ఇవాళే చివరిరోజు

పాట్నా: కేంద్ర హోం మంత్రి, బీజేపీ సీనియర్ నేత అమిత్‌షా పాట్నాలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్‌కు నామినేషన్ల గడువు శుక్రవారంతో ముగియనున్న నేపథ్యంలో అమిత్‌షా, నితీష్ భేటీ ప్రాధాన్యత సంచరించుకుంది.జాతీయ ప్రజాస్వామ్య కూటమి బిహార్‌లో నితీష్ కుమార్ సారథ్యంలో ఎన్నికలు వెళ్తోందని అమిత్‌షా ఇప్పటికే ధ్రువీకరించారు. ఎన్నికల ప్రచారానికి కూడా ఆయనే సారథ్యం వహిస్తారని చెప్పారు. గతంలో జేపీ ఉద్యమంలోనూ, ఎమర్జెన్సీలోనూ పాల్గొన్న ప్రముఖ



నేతల్లో కుమార్ ఒకరని ప్రశంసించారు. రాష్ట్రాల్లో కానీ, కేంద్రంలో కానీ పూర్తి మెజారిటీతో తాము ఎప్పుడు గెలిచినా సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతుంటామని, భాగస్వామ్య పార్టీలను ఎప్పుడూ గౌరవిస్తుంటామని చెప్పారు. ఈసారి కూడా అలాగే జరుగుతుందని తెలిపారు.ఎన్డీయే సీట్ల పంపకాల ఫార్ములా ప్రకారం బీజేపీ, జేడీయూ చెరో 101 సీట్లలో పోటీ చేస్తున్నారు. కేంద్ర మాజీ మంత్రి జితన్ రామ్ మాంఝీ సారథ్యంలోని హిందూస్థాని అవామ్ మోర్చా (సెక్యూలర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహ రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) చెరో ఆరు సీట్లలో పోటీ చేస్తున్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జన్‌శక్తి పార్టీ (రామ్ విలాస్) 29 సీట్లలో పోటీ చేస్తోంది. 243 మంది సభ్యుల బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా నవంబర్ 6,11 తేదీల్లో పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

## ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు

### స్మార్ట్ ఫోన్ తో పిల్లలలో పెరుగుతున్న నోమోఫోబియా

### అంతర్జాల ముసుగులో తప్పటడుగులు వేస్తున్న పిల్లలు

### మనోవైజ్ఞానిక ప్రేరణ సదస్సులో తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం ఏ కరీం.

హైదరాబాద్ అక్టోబర్ 17 (:ప్రపంచ మానసిక ఆరోగ్య దినం పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు మానసిక ఆరోగ్య సంరక్షణ మరియు మనోవైజ్ఞానిక ప్రేరణపై అవగాహన సదస్సును శుక్రవారం చౌటుప్పల్ లోని జయశ్రీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. పిల్లల చదువు పై సామాజిక మాధ్యమాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, స్మార్ట్ ఫోన్ లో స్క్రీన్ ని స్క్రోల్ చేస్తూ నియంత్రణ కోల్పోయిన పిల్లలలో నోమోఫోబియా అనే మానసిక రుగ్మత లక్షణాలు పెరుగుతున్నాయని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం ఏ కరీం అన్నారు. ఈ సదస్సులో సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం ప్రధాన శిక్షకులుగా పాల్గొని మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ లో రీల్స్, గేమింగ్, షార్ట్స్ లో కూరుకుపోయి అసంకల్పితంగానే పిల్లలు వారి సహజ మానసిక స్థితిని కోల్పోతున్నారని.

## స్థానిక ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు.. ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నించిన హైకోర్టు



హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. స్థానిక ఎన్నికలపై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ చర్చించి చెప్పాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచూ ప్రభుత్వం జారీచేసిన జీవోను హోకోర్టు కొట్టివేడంతో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈ నెల 9 న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. గురువారం సుప్రీంకోర్టు కూడా ఎన్నికలకు వెళ్లమని చెప్పింది కదా అంటూ వ్యాఖ్యానించింది. ఎన్నికలు పెట్టుకోవచ్చని ఓరల్‌గా మాత్రమే చెప్పిందని.. ఆర్డర్‌లో ఎక్కడా చెప్పలేదని ఎలక్షన్ కమిషన్ తరఫు న్యాయవాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాశామని కోర్టుకు తెలిపారు. బీసీ రిజర్వేషన్లలను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం. మళ్లీ రిజర్వేషన్లను గూర్చి ప్రభుత్వంతో చర్చించాకే రీ నోటిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. రెండు వారాల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరడంతో తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

## బీసీ బంద్‌కు కవిత మద్దతు

హైదరాబాద్, అక్టోబరు17 : బంద్ ఫర్ జస్టిస్ పేరుతో బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు కవిత.తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని... అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా బీసీ రిజర్వేషన్లపై ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.




## ఒకవేళ దాడులు కొనసాగిస్తే.. హమాస్‌పై సైనిక చర్యే: ట్రంప్ వార్నింగ్

న్యూయార్క్: హమాస్‌కు వార్నింగ్ ఇచ్చారు డోనాల్డ్ ట్రంప్ఒకవేళ గాజాలో సాధారణ పౌరులను హమాస్ టార్గెట్ చేస్తే, అప్పుడు హమాస్‌పై మిలిటరీ చర్యకు దిగుతామని అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు. ట్రుత్ సోషల్ అకౌంట్‌లో ట్రంప్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఒకవేళ ఒప్పందాన్ని ఉల్లంఘించి, గాజాలో సాధారణ ప్రజలను హమాస్ చంపితే అప్పుడు వాళ్లను చంపడం తప్ప తమ వద్ద ఆప్షన్ లేదన్నారు.కొన్ని రోజుల క్రితం ఇజ్రాయిల్, హమాస్



మధ్య శాంతి ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. తమ వద్ద ఉన్న బందీలను ఇజ్రాయిల్‌కు హమాస్ అప్పగించింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్‌లో పర్యటించిన ట్రంప్ ఆ దేశ పార్లమెంట్‌లో ప్రసంగించారు. మృతిచెందిన వారి అప్పగింతకు చెందిన అంశంపై ఓవల్ ఆఫీసులో ట్రంప్ స్పందించారు.చాలా దారుణమైన పద్ధతి అని, వాళ్లు తొవ్వుతున్నారని, చాలా మంది మృతదేహాలను వెలికి తీస్తున్నారని, ఆ తర్వాత వాళ్లు ఆ మృతదేహాలను వేరు చేయాల్సి ఉంటుందన్నారు.

IYYALATELANGANA
ఇయ్యాల తెలంగాణ
మన భాష – మన యాస

# సంపాదకీయం

## బంగారం ధరలకు కళ్లెమెప్పుడు

దేశీయంగా బంగారు ఆభరణాలకు డిమాండ్ లేకపోయినప్పటికీ బంగారం ధర ఎందుకు పెరుగుతుందా అనే సందేహం కలగవచ్చు. నిజానికి బంగారం ధర పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లే కారణమని చెప్పవచ్చు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచ దేశాల పైన సుంకాల పేరుతో అన్ని దేశాల పైన పన్ను బాదుడు మొదలుపెట్టారు. బంగారం ధర ప్రతిరోజు భారీగా పెరుగుతోంది. అడ్డు అదుపు లేకుండా పసిడి ధరలు పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లో పరిస్థితులే కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఓవైపు భారీగా పెరిగిన ధరల నేపథ్యంలో పసిడి ఆభరణాలు కొనుగోలు చేసేందుకు జనాలు షాపులకు రావడం లేదు. మరోవైపు తయారీదారులకు కూడా భారీగా పెరిగిన పసిడి ధరలతో ఆభరణాలు తయారు చేయాలంటే కూడా 24 క్యారెట్ల గోల్డ్ బిస్కెట్లను కొనుగోలు చేయడానికి పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు మార్కెట్లో ఆశించినంత సేల్స్ లేకపోవడంతో పసిడి వ్యాపారులు సైతం పెద్ద ఎత్తున నష్టపోతున్నారని చెప్పవచ్చు. పెరుగుతున్న ధరల వల్ల అటు కస్టమర్లు, అలాగే మరోవైపు బంగారు ఆభరణాల తయారీదారులు సైతం నష్టపోతున్నారు. డిమాండ్ తగ్గిపోవడంతో పాటు, ముడి బంగారం ధర భారీగా పెరిగిపోవడం వల్ల అటు తయారీ దారులకు కూడా పెద్ద ఎత్తున నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉంటే అటు దేశీయంగా బంగారు ఆభరణాలకు డిమాండ్ లేకపోయినప్పటికీ బంగారం ధర ఎందుకు పెరుగుతుందా అనే సందేహం కలగవచ్చు. నిజానికి బంగారం ధర పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లే కారణమని చెప్పవచ్చు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచ దేశాల పైన సుంకాల పేరుతో అన్ని దేశాల పైన పన్ను బాదుడు మొదలుపెట్టారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యం పెద్ద ఎత్తున దెబ్బతిన్నది అని చెప్పవచ్చు. ఫలితంగా ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లో తమ పెట్టుబడులను బంగారం వైపు తరలించడం ప్రారంభించారు. సాధారణంగా బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడి సాధనంగా చెబుతుంటారు. అంతర్జాతీయ మార్కెట్లలో ఎప్పుడూ ఒడిదుడుకులు ఏర్పడినప్పటికీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు తరలిస్తుంటారు. దీంతో పసిడి ఆభరణాల డిమాండ్ తో సంబంధం లేకుండా అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధర పెరగడం ప్రారంభించింది. చైనా సెంట్రల్ బ్యాంకు సైతం పెద్ద ఎత్తున ముడి బంగారం కొనుగోలు చేసిన నేపథ్యంలో బంగారం డిమాండ్ భారీగా పెరిగిపోయి ధరలు కూడా ఒక్కసారిగా ఆకాశాన్ని తాకడం ప్రారంభించాయి. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా బంగారం ధర ఒక ఔన్స్ 3000 డాలర్ల నుంచి 4000 డాలర్లకు ఈ ఏడా?ది పెరిగింది. ఫలితంగా బంగారం ధర దేశీయ మార్కెట్లలో ఏకంగా 24 క్యారెట్ల 10 గ్రాములకు గానూ 1.30 లక్షల రూపాయలకు తాకింది. డాలర్ విలువ పుంజుకోవడం ద్వారా బంగారం విలువ కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అమెరికా డాలర్ విలువ పెరగడానికి ట్రంప్ సర్కార్ చర్యలు తీసుకున్నట్లయితే బంగారం ధర కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లు పెంచినట్లయితే, అమెరికా జారీ చేసే ట్రెజరీ బాండ్ల యీల్డ్స్ రాబడి పెరుగుతుంది అప్పుడు ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు నుంచి తరలించి అమెరికా జారీ చేసే ట్రెజరీ బాండ్ల వైపు పెడతారు. ఫలితంగా బంగారం ధర తగ్గే అవకాశం ఉంటుంది. రాజకీయ అస్థిరత, వాణిజ్య వివాదాలు, భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా పెట్టుబడిదారులు బంగారం వైపు మొగ్గు చూపుతారు. ఈ స్థాయిలో పెరుగుతున్న గోల్డ్ త్వరలోనే పతనం కానుందని అంటున్నారు, ఈ సంవత్సరం బంగారం ధరలు భారీగా పెరిగాయి. వార్షిక ప్రాతిపదికన బంగారం ధర దాదాపు 61 శాతం పెరిగింది, ఇది షేర్లు, బాండ్లు, ఇతర పెట్టుబడి సాధనాలతో పోలిస్తే పెట్టుబడిదారులకు అత్యధిక రాబడిని అందించే ఎంపికగా నిరూపితమైంది. అయితే, రాబోయే రోజుల్లో ఈ పెరుగుదల కొనసాగుతుందా లేదా బంగారం ధరలు తగ్గుతాయా అనే ప్రశ్న ఇప్పుడు మార్కెట్లో తలెత్తుతోంది. బ్యాంక్ ప్రకారం, వచ్చే ఏడాది బంగారం ధరలు భారీగా పడిపోయే అవకాశం ఉంది. ఈ సంవత్సరం బంగారం రికార్డు స్థాయికి చేరుకోవడానికి ప్రధాన కారణాలు భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత, ఆర్థిక అనిశ్చితి, డాలర్ బలహీనత, జూ వడ్డీ రేట్లలో మార్పులుగా భావిస్తున్నారు. స్పాట్ గోల్డ్ ఇప్పటివరకు అత్యధికంగా ఔన్సుకు వి4,225.69కి చేరుకుంది, ఆ తర్వాత 0.4 శాతం పెరిగి వి4,224.79కి చేరుకుంది. ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి లేదా సంక్షోభం ఏర్పడినప్పుడల్లా, పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తిగా బంగారంలో పెట్టుబడులు పెంచుతారు. రాయిటర్స్ ద్వారా ఉటంకించిన నివేదిక ప్రకారం, ఈ సంవత్సరం చివరి నాటికి బంగారం ధరలు ఔన్సుకు వి4,400 వరకు చేరుకోవచ్చు, అయితే 2026 జూన్ నాటికి ఇది వి4,600 చుట్టూ ఉండవచ్చు. అయితే, వచ్చే ఏడాది ద్వితీయార్థంలో ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. రాజకీయ అస్థిరత, సుంకాల వివాదాలు, భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత వంటి కారణాల వల్ల పెట్టుబడిదారులు ఇప్పటికీ బంగారం వైపు ఆకర్షితులవుతారు. 2026 మధ్య నాటికి వెండి ధరలు ఔన్సుకు వి57.50కి చేరుకోవచ్చని కూడా నివేదిక అంచనా వేసింది. అయితే, జూ ఫెడరల్ రిజర్వ్ కఠినంగా వ్యవహరిస్తే లేదా జూ ఆర్థిక వ్యవస్థ ఊహించిన దానికంటే మెరుగ్గా రాణిస్తే, దీనికి వ్యతిరేక ప్రభావం ఉండవచ్చు.

# అమెరికా మిలిటరీ టెక్నాలజీకే ఎసరు

న్యూఢిల్లీ, అక్టోబరు 17, (న్యూస్ పల్స్)అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక.. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రపంచ దేశాలన్నీ అమెరికాకే వ్యతిరేకంగా మారుతున్నాయి. మరోవైపు అన్నీ తమకే కావాలన్న స్వార్థంతో ట్రంప్ ప్రపంచ దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. ప్రపంచంలో అరుదుగా లభించే ఎర్త్ మినరల్స్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్న చైనాకు చెక్ పెట్టేందుకు వ్యూహాత్మకంగా పావులు కదువుపుతున్నారు. చైనాపై భారీగా సుంకాలు విధిస్తున్నారు. దీంతో చైనా కూడా ఎక్కడా తగ్గడం లేదు. అగ్రరాజ్యానికే సవాల్ విసురుతోంది. తాజాగా తీసుకున్న నిర్ణయంతో అమెరికా మిలిటరీ టెక్నాలజీకే ఎసరు వచ్చేలా ఉంది. చెనా తాజాగా రేర్ ఎర్త్ ఎగుమతులపై నియంత్రణలు కఠినం చేసింది. ఈ లోహాలే ఆధునిక మిలిటరీ, సెమీకండక్టర్, గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీలకు ప్రాణాధారం. అమెరికా, యూరప్, జపాన్ వంటి దేశాలు ఇప్పటి వరకు ఇవి ఎక్కువగా చైనాపై ఆధారపడ్డాయి. ఇప్పుడు బీజింగ్ పట్టుబిగించడంతో ఆ ఆధార వ్యవస్థే కదిలిపోయింది. రేర్ ఎర్త్ మెటల్స్‌లో నియోడియమియం, ప్రాసియోడియమియం, డిస్ప్రోస్యియం వంటి లోహాలు ప్రధానమైనవి. వీటితో జెట్ ఇంజిన్లు, క్షిపణి నియంత్రణ వ్యవస్థలు, రాడార్ సెన్సర్లు, మొబైల్ ఫోన్లు నిర్మించబడతాయి. ప్రపంచంలోని సుమారు 70% సరఫరా చైనాకు చెందిన గనుల నుంచే వస్తుంది. ఒక గనిలో ఉత్పత్తిని తగ్గించినా ప్రపంచ మార్కెట్లో ధరలు క్షణాల్లో పెరుగుతాయి. టెక్నాలజీ ఆధిపత్యం కోసం ప్రతిదశలో చైనాకు సవాలు విసిరిన అమెరికా ఇప్పుడు రేర్ ఎర్త్ సరఫరాలో బంధింపబడిన స్థితిలో ఉంది. మిలిటరీ సాధనాలు, జాతీయ రక్షణ పరిశ్రమల ఉత్పత్తి ఆలస్యమవుతోంది. టెక్ కంపెనీలు ప్రత్యామ్నాయ మూలాలు కనుగొనడానికి ప్రయత్నిస్తున్నాయి. కాని తక్షణ పరిష్కారం లేదు. దీంతో వాషింగ్టన్ మళ్లీ భారత్ వంటి మిత్రదేశాల సహకారం కోసం చూస్తోంది. అమెరికా గతంలో వాణిజ్య టారిఫ్‌లతో భారత ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి తెచ్చింది. ఇప్పుడు ఆర్థిక పరిస్థితులు మారడంతో భారత్ సహకారం తప్పనిసరైంది. భారత్‌లోని ఆంధ్రప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్‌లలో రేర్ ఎర్త్ ఖనిజ వనరులను అభివృద్ధి చేసే దిశగా ముందుకువెళ్తోంది. ఇది భారత్‌కు ద్విగుణ ప్రయోజనం. ఒకటి వ్యూహాత్మక చర్చల్లో ప్రాధాన్యం పెరగడం. రెండోది అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షించగలగడం. చైనా “టెక్నాలజీ ఆయుధం”గా రేర్ ఎర్త్‌ను ఉపయోగించడం ప్రారంభించింది. దీంతో అమెరికా, యూరప్ తమ పరిశ్రమల్లో కొరతను ఎదుర్కొంటున్నాయి. గ్రీన్ ఎనర్జీ (ఇవి వాడే బ్యాటరీలు, టర్బైన్‌లు) ప్రాజెక్టులు మందగిస్తున్నాయి. టెక్ మార్కెట్లలో అనిశ్చితి పెరిగింది. ఈ పరిణామాలు చైనా “సైలెంట్ వెపన్” ప్రభావాన్ని మరోసారి నిరూపిస్తున్నాయి. రేర్ ఎర్త్ యుద్ధం కేవలం మినరల్ సప్లై పోరు కాదు.. ఇది భవిష్యత్తు టెక్నాలజీ ఆధిపత్యంపై పోరాటం. చైనా ఒకే నిర్ణయంతో ప్రపంచ సరఫరా గొలుసును కుదిపేసింది. భారత్ వంటి దేశాలు ఇప్పుడు వ్యూహాత్మకంగా కొత్త అవకాశాల సరిహద్దులో నిలిచాయి.

# కొండా పదవికి ఎసరు




హైదరాబాద్, అక్టోబరు 17, (న్యూస్ పల్స్)కొండా సురేఖ మంత్రిపదవికి ఎసరు వచ్చింది. ఆమెను తప్పించేందుకు రంగం సిద్ధమైనట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి, మంత్రులపై ఆమె కుమార్తె చేసిన వ్యాఖ్యలతోపాటు కొండ సురేఖ కూడా సన్నిహితుల వద్ద ఇలాంటి కామెంట్స్ చేసినట్టు తెలుస్తోంది. అంతే కాకుండా మొదటి నుంచి ఆమె వివాదాల్లో ఇరుక్కోవడం తర్వాత ప్రభుత్వం వాటిని సమర్థించుకోవడం సాధారణంగా మారింది. ఇప్పటి వరకు ఎక్కువ వివాదాల్లో ఇరుక్కున్న మంత్రిగా కొండా సురేఖ పేరు పొందారు. కేటీఆర్, నాగార్జున ఫ్యామిలీ ఇష్యూలపై మాట్లాడటం, తర్వాత ఓ ప్రైవేటు పార్టీలో మందు గురించి మాట్లాడటం, తోటి మంత్రులతో గిల్లికజ్జాలు, ఇలా వివిధ రకాలైన వివాదాల్లో ఇరుకుంటూ వస్తున్నారు. ఇప్పుడు వెలుగు చూసిన వివాదం మరింత రచ్చకెక్కింది. ఏకంగా ఓ కంపెనీ ప్రతినిధులను గన్‌తో బెదిరించిన వ్యక్తికి వంతపాడుతూ కాపాడే ప్రయత్నం చేయడంతో ముఖ్యమంత్రి సీరియస్‌గా ఉన్నట్టు తెలుస్తోంది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారు. మొదటి నుంచి వివాదాల మంత్రిగా ఉన్న కొండా సురేఖపై మొత్తం మంత్రిమండలే గుర్రుగా ఉన్నట్టు తెలుస్తోంది. అందుకే దీనిపై అధినాయకత్వానికి ఫిర్యాదు చేసి తప్పించాలని చూస్తున్నారు. బుధవారం నుంచి ఓఎస్డీ చుట్టూ రాజుకున్న వివాదంలో ఆమె కుమార్తె చేసిన కామెంట్స్ మరింత కాక రేపాయి. ఏకంగా టెండర్ల పేర్లతో, సెటిల్మెంట్ల పేర్లతో దోపిడీ జరుగుతుంది అని సిట్టింగ్ మినిస్టర్ కూతురే కామెంట్స్ చేయడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. సీఎం అనుచరుడు రోహిణ్ రెడ్డి దందాలు చేస్తున్నారని, సీఎం బ్రదర్స్ కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి గురించి, రేవంత్ అంతర్గత విషయాలపై సుస్మిత బహిరంగంగా మీడియా ముందు విమర్శలు చేశారు. వీటన్నింటిపై గుర్రుగా ముఖ్యమంత్రి ఇంకా కొండా సురేఖను కొనసాగిస్తే వాటికి సమ్మతించినట్టు అవుతుందని భావిస్తున్నారట. అందుకే ఆమెను తప్పించేందుకు సిద్ధమయ్యారని అంటున్నారు. మేడారం పనుల టెండర్లతో మొదలైన వివాదం ఇప్పుడు మరింత పీక్స్ వెళ్లింది. అప్పటి నుంచి ముఖ్యమంత్రి మీటింగ్స్‌కు కొండా సురేఖ దూరంగా ఉంటున్నారు. ఇవాళ కేబినెట్‌కు వస్తారో రారో కూడా తెలియడం లేదు. అందుకే ఇంత గ్యాప్ వచ్చిన తర్వాత టీంగా పని చేయడం కష్టమని సీఎం సన్నిహితులు చెబుతున్నారు. కొండా సురేఖను తప్పించేందుకు అధిష్ఠానం ఓకే చెబుతుందా లేదా అన్నది మాత్రం అనుమానంగా ఉంది. అసలే బీసీల కోసం పోరాడుతున్న పార్టీగా ఎస్టాబ్లిష్ అవుతున్నారు. ఈ టైంలో ఓ బీసీ మహిళను తప్పిస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయనేది బేరీజు వేసుకుంటున్నారు. దీనికి కౌంటర్‌గా ఏం చేయాలనే విషయంపై చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. అసలే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు, మరోవైపు లోకల్ బాడీ ఎన్నికల వేళ కొండా సురేఖపై తీసుకునే నిర్ణయం పార్టీకి ఇబ్బంది లేకుండా ఏం చేయాలో ఆలోచిస్తున్నారు. అసలే కోర్టు వివాదాలతో బీసీ సంఘాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు నిరసనలు చేపడుతున్నారు. ఈ టైంలో ఈ నిర్ణయం తీసుకుంటే వచ్చే పరిణామాలపై సమాలోచనలు జరుపుతున్నారు. సురేఖతో పార్టీ పెద్దలు మాట్లాడి ఆమెకు స్వతహాగా తప్పుకునేలా కూడా ఒప్పించే ఛాన్స్ ఉందని అంటున్నారు. తనపై తన అనుచరులపై ఆరోపణలు వచ్చినందుకు అవి నిర్ధారణ అయ్యే వరకు పదవికి దూరంగా ఉంటానని చెప్పే ఆస్కారం లేకపోలేదని, దీని వల్ల రెండు వర్గాలను కూల్ చేసినట్టు అవుతుందని కూడా పార్టీలోని ఓ వర్గం ప్రయత్నాలు చేస్తోంది.

# సి పి ఆర్ గురించి ఆశా వర్కర్ కు అవగాహన కల్పించిన 108 మెడికల్ టెక్నీషన్ మహేందర్



.తొలి ఆకాంక్ష, అక్టోబర్ 17, సిద్దిపేట ప్రతినిధి.ఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ “108” సర్వీసెస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ శ్రీధర్ గారి సమక్షంలో 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ రమేష్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి ఆశా కార్యకర్తలకు మరియు ఏఎన్ఎంస్ కి అపస్మారక పరిస్థితుల్లో వున్నా వారికి ( కార్డి?యాక్ అరెస్ట్) సమయంలో ప్రాణాపాయం నుండి ఎలా కాపాడలో సిపిఆర్ ప్రక్రియ( కార్డియో పాల్మనరీ రెససిటేషన్ )ద్వారా అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉమ్మడి మెదక్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్ గారు. మరియు సిద్దిపేట జిల్లా కోర్డినేటర్ హరిరమా కృష్ణ గారు పాల్గొని ఎటువంటి అత్యవసర పరిస్థితులలో ఐనా 108 అంబులెన్సు, మరియు 102 అమ్మఒడి సేవలను, వినియోగించు కోవాలని మరియు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలని అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్ డాక్టర్ రజిని గారు, హెచ్ఈఓ రమణ గారు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు...

ప్రజలందరికీ విజ్ఞప్తి-డాక్టర్ పెంటవ్ స్వామివివిధ సంఘాలసంఘసేవకులుతొలి ఆకాంక్ష, అక్టోబర్ 17, సిద్దిపేట ప్రతినిధి. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజానీకానికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, సంఘసంస్కర్తలకు, నా హృదయపూర్వక విజ్ఞప్తి తెలియజేస్తున్న తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ విభాగంలో గౌరవ డిజిపి మరియు హైదరాబాద్ సిటీ కమిషనర్ గౌరవ ఉన్నత స్థాయి అధికారులు నూతన పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణ ప్రజల సంరక్షణ కోసం భవితరాలు లిఖించే విధంగా నూతన సంస్కరణలో చేపట్టాలని లా ఉ ఆర్డర్ (ఒడూ)లో కానీ ట్రాఫిక్ విభాగంలో కానీ రోడ్డు



యాక్సిడెంట్ మరణాలు తగ్గించాలని నేపథ్యంలో నూతన సంస్కరణలు చేపట్టారు. 1) సెల్ ఫోన్ డ్రైవింగ్ బండి నడిపేటప్పుడు ఫోన్ లో మాట్లాడుకుంటూ నడిపితే బండి సీజ్ చేయబడును అలాగే కోర్టు ద్వారా చలన కట్టి తీసుకోవాలి. 2) బండి నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి కంపల్సరిగా. లేనియెడల ట్రాఫిక్ వారు ఫొటోస్ దింపడం జరుగుతుంది. 3) సిగ్నల్ లో ఉన్న లైన్ క్రాస్ చేయకుండా బండిని ఆపుకోవాలి. 4) మద్యం సేవించి బండి నడపకూడదు. డ్రంక్ అండ్ డ్రైవింగ్ లో బండి సిజ్ చేసి కోర్టు ద్వారా తీసుకోవడం జరుగుతుంది. 5) ఒకే బండి మీద ముగ్గురు కూర్చొని త్రిబుల్ డ్రైవింగ్ చేయకూడదు. త్రిబుల్ డ్రైవింగ్ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా ఫ్రెండ్లీ పోలీస్ అనే రోజులు రావాలని కోరుతున్నాను



డి సి సి అబ్బర్వెర్గా నియమితులైనా శ్రీ శక్తి సినహా గోయల్ గారిని గాంధీభవన్ లో కలిసి డి సి సి గా ఎవరు ఉంటె బాగుంటది చేపడం జరిగింది పి చంద్ర మోహన్ యాదవ్ ముంద్రాయి శ్రీనివాస్ జంభాగ్ డివిజన్ అధ్యక్షుడు కొర్రి రాధా కృష్ణ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు




క్రీడా విభాగంలో విశిష్ట సేవలు అందించిన ఆల్ ఇండియా మాస్టర్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ సభ్యుడు డిఫెన్స్ క్రీడా అధికారి బీసురుకు మల్లే నరసింహా కు కాంబిజి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ పట్టాన్న తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిసా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ కమిషనర్ సభ్యుడు ప్రొఫెసర్ ఎల్.బీ.లక్ష్మీకాంత రాథోడ్, ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ఆఫ్ దీ డిపార్ట్మెంటల్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ తదితర ప్రముఖుల చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆల్ ఇండియా డిఫెన్స్ అథ్లెటిక్ చాంపియన్షిప్లో వరుసగా 15 సార్లు పథకాలను చేయి చిక్కించుకొని అడ్వాన్స్ స్పోర్ట్స్ థెరపీ స్కూల్ ఆఫ్ లండన్ లో కూడా పథకాన్ని సాధించాడు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన అడ్వాన్స్ స్పోర్ట్స్ స్పోర్ట్స్ థెపిస్ట్ లో ఉత్తమ స్థాయిలో రాణించారు. డిఫెన్స్ క్రీడాకారులకు అనే మేలుకోవలు నేర్పిస్తూ వాలని క్రీడల్లో రాణించే విధంగా సేవలందిస్తున్న ఆయన సేవలను అందరూ కొనియాడారు

## మేడ్చల్ జిల్లా జమునాస్టిక్ నూతన కార్యవర్గం



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు ఎన్నిక 2025 అక్టోబర్ 12 ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు సికింద్రాబాద్‌లోని రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో జరుగుతుంది. తెలంగాణ జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.సోమేశ్వర్ పరిశీలకుడిగా వచ్చారు మరియు రంగారెడ్డి ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జె.మనోహర్ కుమార్ కూడా పరిశీలకుడిగా వచ్చారు. ఈ క్రింది అభ్యర్థులు పదవులకు ఎన్నికయ్యారు. 1. అధ్యక్షుడు: మన్వేంద్ర మిశ్రా 2. ఉపాధ్యక్షుడు: వై.రవీందర్ జి.పద్మజ 3. ప్రధాన కార్యదర్శి: బి.శ్రీనివాస్ రావు 4. సంయుక్త కార్యదర్శి: కె రమేష్ పి. కృష్ణార్జునుడు బి. మురళి ఎ. థోరా 5. ట్రెజర్: వి.కసుల్ నాయుడు 6. ఈ.సి. సభ్యులు: ఎస్.హనుమంత్ ఎన్.సందీప్ డి. సౌమ్య ఎన్. శశిధర్ ఎల్. సిద్ధు వర ప్రసాద్ ఎన్. కథిలక్

## అందుబాటులోకి డిజిటల్ రూపాయి యాప్

ముంబై, అక్టోబరు 17, (న్యూస్ పల్స్)భారతీయ రిజర్వ్ బ్యాంక్ ముంబైలో నిర్వహించిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో ఆఫ్‌లైన్ డిజిటల్ రూపాయిని ప్రారంభించింది. ఆఫ్‌లైన్ డిజిటల్ రూపాయి ప్రత్యేకత ఏమిటంటే, మీరు ఇంటర్నెట్ లేదా మొబైల్ నెట్‌వర్క్ లేకుండా కూడా డిజిటల్ చెల్లింపులు చేయవచ్చు. మీరు దీన్ని నగదు రూపాయిల వలె ఖర్చు చేయవచ్చు. దీని కోసం మీరు ఏదైనాక్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలి లేదా బటన్ ప్రెస్ చేయాలి. అప్పుడు మీ చెల్లింపు విజయవంతంగా పూర్తవుతుంది. మీరు మీ డబ్బును డిజిటల్ పద్ధతిలో మీ వాలెట్‌లో ఉంచుకోవచ్చు. డిజిటల్ రూపాయి లేదా వ? భారతదేశ సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ . మీరు దీనిని భారతీయ రూపాయి డిజిటల్ అవతార్ అని కూడా చెప్పవచ్చు. మీరు ఇంటర్నెట్ లేకుండా కూడా డిజిటల్ రూపాయిని ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, ఇది మీ పర్సులో ఉంచిన నగదు లాంటిదే. తేడా ఏమిటంటే ఇది డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంది. మీరు దీన్ని మీ డిజిటల్ వాలెట్‌లో ఉంచుకుని ఆఫ్‌లైన్‌లో ఉపయోగించవచ్చు. అలాగే, మీ ప్రతి లావాదేవీకి బ్యాంక్ ఖాతాకు యాక్సెస్ ఉండవలసిన అవసరం లేదు.

ఇయ్యాల తెలంగాణ



# బంద్ ను విజయవంతం చేయాలని ర్యాలీ.......

## బీసీ నేత లింగంగౌడ్

హైదరాబాద్ అక్టోబరు 17, (న్యూస్ పల్స్)బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం శనివారం జరిగే బంద్ ను విజయవంతం చేయాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ బీసీ సంఘాలు ఆల్ పార్టీల ఆధ్వర్యంలో బషీర్బాగ్ లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి లోయర్ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ యొక్క ర్యాలీలో ఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ కోదండరాం, మాల మహానాడు నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ బీసీ జేఏసీ నాయకులు రాజారాం యాదవ్ పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కవ్వంపల్లి పై రసమయి బాలకిషన్ అనుచిత వ్యాఖ్యలు

## భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు... రసమయి దిష్టిబొమ్మలు దహనం

కరీంనగర్ అక్టోబరు 17, (న్యూస్ పల్స్)మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పట్ల మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన అనుశ్చిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి.

రసమయి తీరును నిరసిస్తూ మానకొండూరు నియోజకవర్గంతో పాటు కరీంనగర్లో కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనకు దిగి రసమయి దిష్టిబొమ్మలు దహనం చేశారు. రసమయికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎమ్మెల్యే పట్ల చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిచో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. రసమయి బ్లాక్ మెయిలర్ అని, కెసిఆర్ ను బ్లాక్ మెయిల్ చేసిన చరిత్ర రసమయిదని విమర్శించారు. మరోసారి కవ్వంపల్లిని విమర్శిస్తే బట్టలూడదీసి కొడతామని, భౌతిక దాడులు తప్పవని హెచ్చరించారు. దిష్టిబొమ్మ దహనం అనంతరం వ్యక్తిగత దూషణలతో ఎమ్మెల్యే పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన రసమయిపై చర్యలు తీసుకోవాలని సిపి గౌస్ ఆలం కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి అంజన్ కుమార్ నాయకులు అరుణ్, ఎండి తాజ్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# రసమయి ఫామ్ హౌస్ పై కాంగ్రెస్ శ్రేణుల దాడి

కరీంనగర్ అక్టోబరు 17, (న్యూస్ పల్స్)మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అనుశ్చిత వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు, బెజ్జంకి మండలం గుండారం లో రసమయి ఫామ్ హౌస్ పై దాడికి దిగాయి. రసమయి ఫామ్ హౌస్ పై రాళ్లు రువ్వారు. ఫామ్ హౌస్ అద్దాలు ధ్వంసం చేసారు. పోలీసులు అడ్డుకుని పలువురిని అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బెజ్జంకి పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. రసమయి తీరుపై పై ఎమ్మెల్యే కవ్వంపల్లి మండిపడ్డారు. తనపై వ్యక్తిగత దూషణలు చేయడంతోనే పోలీసులకు పిర్యాదు చేశానని చెప్పారు. తన తల్లి రోడ్లు ఊడ్చే ఉత్తములను తయారు చేసింది. రసమయిలా చిల్లర వానిలా తయారు చేయలేదని అన్నారు. తాను అన్న మాటపై పోలీసుల ఫిర్యాదు చేసి చట్ట పరిధిలో చర్యలు తీసుకోనుంటివి. అలా కాకుండా ఫోన్ చేసి బూతు పురాణంతో కుటుంబ సభ్యులను దూషించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అమెరికా నుండి రా.. నీ సంగతి ఏంటో తేల్చుతా నని హెచ్చరించారు.

# సరిహద్దుల్లో భారత్ డర్టీ గేమ్స్ ఆడుతోంది

## పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్

న్యూ ఢిల్లీ అక్టోబర్ 17 ;భారత్పై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి నోరు పారేసుకున్నారు. సరిహద్దుల్లో భారత్ డర్టీ గేమ్స్ ఆడుతోందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాలిబన్లతో సరిహద్దు ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో రెండు వైపులా యుద్ధానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. టెలివిజన్ ఛానెల్తో ఖవాజా ఆసిఫ్ మాట్లాడారు. ఈ సందర్భంగా భారత సరిహద్దులో ఉద్రిక్తతలు తీవ్రమయ్యే అవకాశం ఉందా? అని విలేకరు ప్రశ్నించగా అందుకు ఆయన బదులిస్తూ.. 'ఖచ్చితంగా.. దాన్ని తోసిపుచ్చలేము. అందుకు బలమైన అవకాశాలు ఉన్నాయి' అంటూ వ్యాఖ్యానించారు. పాక్ విషయంలో ఆఫ్ఘాన్, భారత్ అనుచితంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. సరిహద్దుల్లో భారత్ డర్టీగేమ్స్ ఆడుతోందని వ్యాఖ్యానించారు. రెండు వైపులా యుద్ధానికి సిద్ధంగా ఉన్నామన్నారు.యుద్ధ పరిస్థితులపై ప్రతిస్పందించడానికి ఇప్పటికే వ్యూహాలను రూపొందించినట్లు ఈ సందర్భంగా ఖవాజా ఆసిఫ్ తెలిపారు. అయితే, యుద్ధ వ్యూహాలను బహిరంగంగా చర్చించలేనంటూ వ్యాఖ్యానించారు. ఎలాంటి పరిస్థితులను అయినా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ ఈ సందర్భంగా ప్రకటించారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. కాగా, ఖవాజా ఆసిఫ్ ఇప్పటికే భారత్ తరఫున ఆఫ్గాన్ పరోక్ష యుద్ధం చేస్తుందంటూ నిందలు మోపే ప్రయత్నం చేసిన విషయం తెలిసిందే.

# రాంపల్లి శ్రీ హనుమాన్ విగ్రహం ధ్వంసం నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

## బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు డిమాండ్

హైదరాబాద్ అక్టోబర్ 17 రాంపల్లి రామాలయం ముందు శ్రీ హనుమాన్ విగ్రహం ధ్వంసం చేయబడిన ఘటనపై బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికులతో కలిసి రామాలయాన్ని సందర్శించి అక్కడి పరిస్థితిని స్థానికులను అడిగి తెలుసుకు న్నారు. పరిస్థితిని పరిశీలించిన ఆయన, ఇది కేవలం విగ్రహం దాడి కాకుండా హిందువులపై దాడి అని పేర్కొన్నారు. గతంలో ముత్యాలమ్మ, గణేష్, నవగ్రహ, భూలక్ష్మి, మాతాజీ ఆలయాలపై జరిగిన అనేక దాడులను గుర్తు చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే పోలీసులు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. హిందువుల ఆరాధ్య దేవుడు, ధైర్యాన్ని ప్రసాదించే ఆంజనేయ స్వామి విగ్రహంపై దాడి ప్రతి హిందువుపై దాడిగా పరిగణిస్తున్నాం.గతంలో ముత్యాలమ్మ ఆలయం, గణేష్ విగ్రహాలు, శంషాబాద్లోని నవగ్రహ ఆలయం, రక్షాపురంలోని భూలక్ష్మి ఆలయం, శివాజీ నగర్లోని మాతాజీ ఆలయం వంటి అనేక దేవాలయాలపై దుండగులు దాడులకు పాల్పడ్డారు.

# బుగులోని జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలి-ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ భూపాలపల్లి.అక్టోబరు 17, (న్యూస్ పల్స్)బుగులోని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో దేవాదాయ శాఖ



ఆధ్వర్యంలో జరిగిన శ్రీ బుగులోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం జాతర, బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పోలీస్, సింగరేణి, వైద్య, ఆర్టీసీ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.శాసన సభ్యులు మాట్లాడుతూ, రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో నవంబర్ 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరకు వేలాదిమంది భక్తులు తరలివస్తారని, అందువల్ల అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా తాత్కాలిక మరమ్మతులు, రహదారి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. భక్తులు గుట్టపైకి ఎక్కడానికి అనువుగా ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.పరకాల, భూపాలపల్లి మరియు ఇతర డిపోల నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యవసర వైద్య కేంద్రాలు, 108 అంబులెన్స్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. భక్తులకు సురక్షిత త్రాగునీరు అందించేందుకు ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు.జాతర సమయంలో భక్తుల రద్దీ నియంత్రణకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచాలని, అలాగే అటవీ శాఖ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జాతర నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారిగా చేపట్టాల్సిన పనులపై అంచనా నివేదికలు ఇవ్వాలని సూచించారు. సిసి కెమెరాల ద్వారా బందోబస్తు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలోఎస్పీ కిరణ్ ఖరే, అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఆర్టీసీ డిఎం ఇందు, డివిజనల్ పంచాయతి అధికారి మల్లికార్జున్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ రమణా రెడ్డి, దేవస్థానం ఈఓ బిల్ల శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాహన మార్కెట్కు కొత్త ఊపు..!

## దీపావళి సీజన్లో భారీగా పెరగనున్న కొనుగోళ్లు..!

యావత్ దేశం దీపావళి పండుగకు సిద్ధమైంది. ఈ క్రమంలో వాహన మార్కెట్కు భారీగా డిమాండ్ పెరుగుతున్నది. పండుగ సీజన్లో పెద్ద సంఖ్యలో జనం కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలో గ్రాంట్ థార్న్టన్ ఇండియా నిర్వహించిన ఓ సర్వే నిర్వహించింది. దేశవ్యాప్తంగా 2800 మంది అభిప్రాయాలు సేకరించింది. సర్వే ప్రకారం.. మారుతున్న జీవనశైలి, కొత్త సాంకేతిక పరిజ్ఞానం, జీఎస్టీ 2.0 వంటి ప్రభుత్వ సంస్కరణలు మార్కెట్కు బూస్ట్ ఇచ్చాయని సర్వే




పేర్కొంది. సర్వేలో పాల్గొన్న 41శాతం మంది రాబోయే మూడునాలుగు నెలల్లో కొత్తగా కారును కొనుగోలు చేయాలని యోచిస్తున్నట్లుగా చెప్పారు. 72శాతం మంది జీఎస్టీలో మార్పుల నేపథ్యంలో కార్ల కొనుగోలును వాయిదా వేసినట్లు చెప్పారు. గ్రాంట్ థోర్న్టన్ విశ్లేషకుడు సాకేత్ మెహ్రా మాట్లాడుతూ.. ఈ పండుగ సీజన్లో అమ్మకాలకు అవకాశం మాత్రమే కాదని.. వినియోగదారుల ప్రవర్తనలో మార్పులను ప్రతిబింబిస్తుందన్నారు. వాహనాల కొనుగోలుదారులు భద్రతతో పాటు ప్రీమియం ఫీచర్స్ కోసం అదనంగా చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలతో వాహనాల ధరలు తగ్గాయని, డిజిటల్ ప్లాట్ఫారమ్లు ప్రజలు కార్లను కొనుగోలు చేసే విధానాన్ని పూర్తిగా మార్చివేశాయన్నారు. 38 శాతం మంది వినియోగదారులు హైబ్రిడ్ కార్లను ఇష్టపడుతున్నారని, పెట్రోల్ కార్లు 30 శాతం మంది, ఎలక్ట్రిక్ కార్లకు 21శాతం మంది ప్రాధాన్యం ఇచ్చినట్లుగా సర్వే తెలిపింది.భారత్లో యూఎస్వీల ఆధిపత్యం కొనసాగిస్తుందని.. 64శాతం మంది యూఎస్వీలను కొనుగోలు చేయనున్నట్లుగా సర్వేలో చెప్పారు. మార్కెట్లో ఎస్యూవీల వాటా 65శాతం ఉంది. ఇది రెండేళ్ల కిందట దాదాపు 50శాతం మాత్రమే ఉంది. 34శాతం మంది కొనుగోలుదారులు భద్రతే అత్యంత ప్రాధాన్యం అంశమని పేర్కొన్నారు. కఠినమైన భద్రతా నిబంధనలు, క్రాష్ టెస్ట్పై అవగాహన, అధునాతన సెక్యూరిటీ ఫీచర్స్తో కూడిన కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లుగా పేర్కొన్నారు. 35 శాతం కంటే ఎక్కువ మంది హై-ఎండ్ వేరియంట్లకు ఎక్కువ చెల్లించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారని సర్వే తెలిపింది. కార్లను కొనుగోలు చేసే ముందు షోరూమ్లతో పాటు ఆన్లైన్లో విస్తృతంగా తెలుసుకుంటున్నారని సర్వే తెలిపింది. 52 శాతం మంది ఆన్లైన్, ఆఫ్లైన్ నుంచి.. 35 శాతం మంది సోషల్ మీడియా, 23 శాతం మంది కార్ యాప్ల ద్వారా సమాచారాన్ని తెలుసుకుంటున్నట్లు చెప్పారు. దీని అర్థం డిజిటల్ ప్లాట్ఫారమ్లు కారు కొనుగోలులో తొలి అడుగుగా మారాయని సర్వే అభిప్రాయం వ్యక్తం చేసింది. మార్కెట్పై జీఎస్టీ రేట్ల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. చిన్న కార్లపై పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి జీఎస్టీ తగ్గించిన విషయం తెలిసిందే. దాంతో కారు ధరలో దాదాపు రూ.లక్ష వరకు ఆదా అయ్యే అవకాశం ఉంది. దీని ప్రభావం టైర్-2, టైర్-3 నగరాల్లో ఎక్కువగా కనిపిస్తున్నది. ఇక్కడ గతంలో కంటే ఎక్కువ మంది కొత్త కార్ల కొనుగోలు కోసం ప్రయత్నిస్తున్నారు. గత నవరాత్రి సీజన్లో వాహనాల రిటైల్ అమ్మకాలు 34శాతం పెరిగిన విషయం తెలిసిందే. ఈ సారి మరింత అమ్మకాలు పెరగవచ్చని మార్కెట్ వర్గాలు ఆశిస్తున్నాయి.

# అధిక వడ్డీ కేసులో మరో నలుగురు ఏజెంట్లు అరెస్ట్

## రూ.6.77 కోట్ల విలువైన ఆస్తి, కార్లు, ఫోన్లు స్వాధీనం

## దేవరకొండ పోలీస్ స్టేషన్లో ఏఎస్పీ మౌనిక వివరాల వెల్లడి

కొండమల్లేపల్లి, అక్టోబర్ 17 : అధిక వడ్డీ కేసులో మరో నలుగురు ఏజెంట్లను అరెస్టు చేసినట్లు దేవరకొండ ఏఎస్పీ మౌనిక తెలిపారు. శుక్రవారం దేవరకొండ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. అధిక వడ్డీ వ్యాపారంలో బాలాజీ నాయక్కు ప్రధాన ఏజెంట్లుగా వ్యవహరిస్తూ,




అమాయకులను నమ్మించి మోసగించిన కేసులో పెద్ద అడిశర్లపల్లి మండలం పలుగుతండాకు చెందిన రమావత్ వినోద్, సురేశ్, చిరంజీవి, రమేశ్ను అరెస్టు చేసినట్లు చెప్పారు. వారి వద్ద నుండి రూ.6 కోట్ల 77 లక్షల విలువైన ఆస్తిని, కార్లు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే 2,508 మంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధిక వడ్డి కేసులో దర్యాప్తు కొనసాగుతుందని ఏఎస్పీ వెల్లడించారు. అరెస్టు చేసిన వారి ఆస్తులను జప్తు చేసి, కోర్టు ద్వారా బాధితులకు అందజేయనున్నట్లు చెప్పారు. బాధితులు ఇతర మార్గాల్లో వెళ్లి మోసపోవద్దని సూచించారు.

# నవంబర్ 11న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రభుత్వ ఆఫీసులు, సంస్థలకు సెలవులు



హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్, ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఆ నియోజకవర్గంలో ఈ నెల 10, 11, 14వ తేదీల్లో ప్రభుత్వం సెలవు ప్రకటించింది. నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ లీవ్ ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పోలింగ్, ఓట్ల లెక్కింపు కేంద్రాలున్న కార్యాలయాలు, సంస్థలకు పెయిడ్ హాలిడే ప్రకటించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికకు నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. నామినేషన్ల దాఖలుకు ఈ నెల 21వ తేదీని తుది గడువుగా విధించారు. ఈ నెల 22న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 24వ తేదీ వరకు అవకాశం కల్పించారు. నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న యూసుఫ్గూడలోని కేవీఆర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీహిల్స్ సిట్టింగ్ ఎమ్మెల్యే గోపీనాథ్ మృతిచెందిన నేపథ్యంలో ఈ ఉపఎన్నిక జరుగుతుంది.

# పత్తి రైతులకు కపాస్ కిసాన్ యాప్పై అవగాహన



కుభీర్ : కేంద్ర ప్రభుత్వం పత్తి రైతుల కోసం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సోనారి క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఎం.నారాయణ (సూచించారు. ఉత్పత్తులను కనీస మద్దతు ధర కు సులభంగా , మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అమ్ముకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.నిర్మల్ జిల్లా కుభీర్ మండలం సోనారి క్లస్టర్లోని హనీపోలి, గోడాపూర్ గ్రామాల పత్తి రైతులకు కిసాన్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు స్లాట్ బుకింగ్, పేమెంట్ ట్రాకింగ్, ఆధార్ , భూమి రికార్డుల ద్వారా సులభంగా నమోదు చేసుకోవడం వంటి సదుపాయాలున్నాయని అన్నారు.ఆధార్ నంబర్తో స్వీయ-నమోదుతో పాటుమార్కెట్లో రద్దీని తగ్గించడానికి , క్యూలను నివారించడానికి స్లాట్ బుక్ చేసుకోవచ్చని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా అమ్మకాలు జరుపుకోవడంతో పాటు పేమెంట్ ట్రాకింగ్ వంటి సదుపాయాల ద్వారా లావాదేవీలలో పారదర్శకతను అందిస్తుందన్నారు ముందుగా ప్లేస్టోర్ నుంచి కపాస్ కిసాన్ యాప్ను డౌన్లోడ్ చేసుకుని యాప్లో ఆధార్, భూమి రికార్డులు (పట్టాదారు పాస్బుక్), పంట రకం, విస్తీర్ణం, ఇతర అవసరమైన వివరాలను నమోదు చేయాలన్నారు.పత్తి అమ్మాలనుకుంటున్న మార్కెట్ను ఎంచుకుని స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పత్తి రైతులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టుల్లో వాటాల కోసమే కాంగ్రెస్ నేతల మధ్య తగాదాలు : హరీశ్రావు

హైదరాబాద్ : కాంట్రాక్టుల్లో వాటాల కోసమే కాంగ్రెస్ నేతల మధ్య తగాదాలు ఏర్పడుతున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు ఆరోపించారు. కమిషన్ల కోసం ఒకరు, కాంట్రాక్టుల కోసం ఒకరు, వాటాల కోసం ఒకరు, అక్రమ వసూళ్ల కోసం, కబ్జాల కోసం ఒకరు అని వర్గాలుగా విడిపోయారు. ఇవాళ కేబినెట్ మీటింగ్ దండుపాళ్యం ముఠా లాగా అయిపోయింది అని హరీశ్రావు విమర్శించారు. ఇవాళ తెలంగాణ భవన్లో హరీశ్రావు మీడియాతో మాట్లాడారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి ఈ ఏడాది అతి తక్కువ పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చాయి. వ్యాపారవేత్తలకు తుపాకులు ఎక్కుపెట్టి బెదిరించి వసూలు చేస్తున్న సంస్కృతి కాంగ్రెస్ పార్టీది. ఇది మేం చేస్తున్న ఆరోపణలు కాదు.. స్వయంగా ఒక మంత్రి కుమార్తె చెప్పిన వాస్తవం. హోం శాఖ సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఉంటే నిష్పాక్షిక దర్యాప్తు ఎలా జరుగుతుంది..? మంత్రుల మధ్య తగాదాలు పెరిగిపోయి.. రాష్ట్రం పరువు బజారున పడేస్తున్నారు అని హరీశ్రావు ధ్వజమెత్తారు.కేసీఆర్ తన పాలనలో కేంద్రంతో కొట్లాడి నీళ్ల వాటా, నిధుల వాటా సాధించారు. కేసీఆర్ హయాంలో పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ ఉండేది. టెక్ మహేంద్ర సీఈఓ వచ్చినప్పుడు వర్షం పడుతుంటే తానే గొడుగు పట్టి వ్యాపారవేత్తలను ఆహ్వానించిన సంస్కృతి మాది.. తుపాకులు పెట్టి వసూళ్ళు చేస్తున్న సంస్కృతి మీది. రేవంత్ రెడ్డి ఇవాళ తెలంగాణలోకి గన్ కల్చర్ తీసుకువచ్చాడు.. అందుకే ఇవాళ రాష్ట్రానికి పెట్టుబడులు తగ్గిపోయాయని హరీశ్రావు పేర్కొన్నారు.మంత్రులు వాటాల కోసం కొట్టుకుంటుంటే సీఎం చోద్యం చేస్తున్నారు. ముఠా పంచాయితీలు తెంపుకోవడానికి నిన్న కేబినెట్ మీటింగ్ పెట్టుకున్నారు. ఎవరికి అందినకాడికి వారు దోచుకుంటున్నారు అని హరీశ్రావు ధ్వజమెత్తారు.



ఇయ్యాల తెలంగాణ

శనివారం 18-10-2025

## అపార్ట్ మెంట్ వద్దనుకుంటున్నారోచ్

హైదరాబాద్, అక్టోబరు 17, (న్యూస్ పల్స్)కాస్త దూరంగా పోయి అయినా ఇండిపెండెంట్ ఇళ్లే కొనాలనుకునేవారు చాలా మంది ఉన్నారు. అలాంటి వారి కోసం హయత్ నగర్ హాట్ ఫేవరేట్ గా మారింది. చిన్న బిల్డర్లు 100 చదరపు గజం నుంచి 300 చదరపు గజాల వరకు ఇళ్లను నిర్మిస్తున్నారు, ధరలు ?45 లక్షల నుంచి ?1 కోటి వరకు చెబుతున్నారు. హయత్‌నగర్ చుట్టూ రెసిడెన్షియల్ ప్లాట్లు ఇంకా అందుబాటులో ధరల్లోనే ఉన్నాయి, ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో చదరపు గజానికి ?35,000 నుంచి ?50,000 వరకు. పెద్ద అంబర్‌పేట్‌లో ?32,000 నుంచి ?54,000 వరకు, పసుమాముల , తట్టి అన్నారంలో ?42,000 నుంచి ?60,000 వరకు ధరలు ఉన్నట్లుగా రియల్ ఎస్టేట్ బ్రోకర్లు చెబుతున్నారు.హయత్‌నగర్ సమీపంలో భూమి ధరలు ఇతర ప్రాంతాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో ఎకరానికి ?3–4.5 కోట్లు, కొంచెం లోపల ?2–3 కోట్లు. రియల్ ఎస్టేట్ నిపుణులు, రీజియనల్ రింగ్ రోడ్ మరియు రింగ్ రైల్ వంటి అవసర సదుపాయాలు మొదలైన తర్వాత భూమి మరియు రెసిడెన్షియల్ ప్లాట్ ధరలు గణనీయంగా పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. అపార్టుమెంట్లు కూడా విరివిగా నిర్మిస్తున్నారు. చదరపు అడుగుకు ?3,400 నుంచి ?4,200 వరకు. డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్: ?45 లక్షల నుంచి ?52 లక్షలు. ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్: ?55 లక్షల నుంచి ?65 లక్షలు. రామోజీ ఫిల్మ్ సిటీ చుట్టూ కొన్ని డెవలపర్లు విల్లాలు నిర్మిస్తున్నారు. హయత్‌నగర్‌కు ఔటర్ రింగ్ రోడ్, విజయవాడ జాతీయ రహదారి ద్వారా మెరుగైన కనెక్టివిటీ ఉంది. సమీపంలో రామోజీ ఫిల్మ్ సిటీ, సంఘి టెంపుల్, మౌంట్ ఓపెరా వంటి ఆకర్షణలు ఉన్నాయి. ఇంజనీరింగ్ , ఫార్మా కాలేజీలు ఉన్నాయి. రీజినల్ రింగ్ రోడ్ , రీజియనల్ రింగ్ రైల్ ప్రాజెక్టులు హయత్‌నగర్‌ను మరింత అభివృద్ధి చేస్తాయి. హయత్‌నగర్‌లో చాలా మంది కొనుగోలుదారులు ప్రాపర్టీలను ఇన్వెస్ట్‌మెంట్ పరంగా కొంటున్నారు.

## మళ్లీ కరీంనగర్ లో వర్గపోరు

కరీంనగర్, అక్టోబరు 17, (న్యూస్ పల్స్) కరీంనగర్‌లో కాషాయ కుంపటి ? బండి వర్సెస్ ఈటల వర్గపోరు మళ్లీ రగిలింది.హుజురాబాద్ నియోజకవర్గం చుట్టూ కాషాయ రగడ స్థానిక ఎన్నికల్లో బీఫాం ఇష్యూనే రచ్చకు కారణమా..? గతంలో బండిపై పరోక్షంగా ఈటల ఘాటు వ్యాఖ్యలు హుజురాబాద్‌లో ప్రెస్‌మీట్ తర్వాత రాజుకున్న మంటలు తెలంగాణ బీజేపీలో కీలక నేతల మధ్య ఆధిపత్య పోరు మళ్లీ రగులుకుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ వర్గం.. ఎంపీ ఈటల రాజేందర్ మధ్య విభేదాలు మరోమారు బయటపడ్డాయి. హుజురాబాద్ పార్టీ నేతల విషయంపై మొదలైన వివాదం రోజురోజుకూ మరింత ముదురుతోంది. హుజురాబాద్‌లో ఆధిపత్యాన్ని నిరూపించుకునే ప్రయత్నంలో ఈటల మాటాల తూటాలు పేలుస్తుంటే.. బండి వర్గం అంతే ధీటుగా కౌంటర్ అటాక్ చేస్తోంది. గతంలోనూ ఈటల, బండి మధ్య పేర్లు ప్రస్తావించకుండా డైలాగ్ వార్ నడిచింది. ఓవైపు రిజర్వేషన్ల పంచాయితీ తేలక.. స్థానిక ఎన్నికలు వాయిదా పడగా.. బండి వర్సెస్ ఈటల వర్గాల తాజా పంచాయితీ పొలిటికల్ హీట్ పెంచుతోంది. ఇంతకీ ఆ రెండు వర్గాల మధ్య తాజా పొలిటికల్ పంచ్‌లకు రీజనేంటి.. నిన్న, మొన్నటి వరకు స్థానికంగా ఉండే నాయకుల్లో కనిపించిన విభేదాలు ఇప్పుడు నేరుగా ముఖ్య నాయకుల మాటలతో మరింత రంజుగా మారిపోయాయా..? తాజా పరిణామాలు పరిశీలిస్తే అవుననే సమాధానం వస్తోందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హుజూరాబాద్ నియోజవర్గంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఇన్నేళ్లుగా హుజూరాబాద్ వైపు కన్నెత్తి చూడని ఈటల రాజేందర్.. ఈమధ్య ఉన్నట్టుండీ రావడం.. అందులోనూ బీజేపీ శ్రేణులను, తన అనుచరులను ప్రేమగా పలకరించడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈటల హుజూరాబాద్ నుంచి మల్కాజిగిరి మకాం మార్చడంతో.. ఆయన ఫాలోయర్స్.. అయోమయంలో పడ్డారు. కారు దిగిన ఆయన కమలదళంలో చేరడంతో.. అప్పటి వరకు ఉన్న అనుచరులకు బీజేపీలో అంతగా ప్రాధాన్యత లేదన్న వాదన లేకపోలేదు. ఈటల మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిచారు సరే.. మా సంగతేంటంటూ ఆయన అనుచరులు ఆవేదన చెందుతున్నారట. ఈటల హుజురాబాద్ రారు.. ఇక్కడి బీజేపీ నాయకులు తమను కలుపుకునిపోరు.. అంటూ వాపోతున్నారట. ఈ నేపథ్యంలో తనను నమ్ముకున్న కేడర్‌కు భరోసా ఇచ్చేందుకు ఈటల తాజాగా హుజురాబాద్ బాట పట్టారు. వరుస పర్యటనలు చేస్తూ అనుచరులకు నేనున్నానంటూ అభయం ఇస్తున్నారు.. తన అనుచరులకు భరోసా ఇవ్వడం అంతా బాగానే ఉన్నా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజూరాబాద్ బీజేపీ అభ్యర్థులకు బీఫామ్స్ నేనే ఇస్తానంటూ ఈటల చేసిన కామెంట్ ఇప్పుడు అగ్గికి ఆజ్యం పోసినట్టయ్యిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అసలే బండి సంజయ్, ఈటల రాజేందర్ మధ్య కోల్డ్ వార్ కంటిన్యూ అవుతోందన్న ప్రచారం ఉంది. అలాంటిది ఇప్పుడు ఏకంగా బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ సెగ్మెంట్‌కే వచ్చి.. కరీంనగర్ పార్లమెంట్‌లోఉండే హుజూరాబాద్‌లో పార్టీ బీఫామ్స్ నేనే ఇస్తానంటూ ఈటల అనడం రచ్చగా మారిపోయిందట.

పైగా ఆ మాటలన్న ఈటలను.. బండి సంజయ్ ఈపాటికే సర్వే చేయించారు కదా.. అని జర్నలిస్టులు అడిగితే..” నేనిక్కడ ఇరవై ఐదేళ్ల నుంచి లీడర్‌ని..” అంటూ బండికి తన మార్క్ కౌంటర్ వేశారు. ఈ వ్యాఖ్యలే ఇప్పుడు కరీంనగర్ బీజేపీలో కొత్త పంచాయితీకి తెరలేపిందన్న చర్చ జోరందుకుంది ఈటల కామెంట్స్‌కు బండి సంజయ్ వర్గం నుంచి కౌంటర్ అటాక్ కూడా వచ్చిందట.”బీఫాంలు ఇచ్చేది వ్యక్తులు కాదు.. బీజేపీ అధిష్టానం” అని స్పష్టం చేస్తోందట బండి వర్గం. గ్రూపులు కట్టి, వర్గాలు విడిపోయేవారి మాట వినే సాంప్రదాయం బీజేపీలో లేదంటూ కూడా కుండబద్దలు కొట్టారు. నిజానికి హై కోర్ట్ స్టేతో స్థానిక సంస్థల ఎన్నికలు ఆగిపోయాయి. ఆ తరవాత హుజురబాద్‌లో ఈటల చేసిన ఈ వ్యాఖ్యలు ఇలా దుమారం రేపుతున్నాయి. అంతా సిద్దమైనప్పటికీ.. ఎన్నికలు ఆగిపోవడంతో స్థానిక నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా బండి వర్సెస్ ఈటల వర్గాల పంచాయితీ.. కరీంనగర్ జిల్లాలో కొత్త పొలిటికల్ హీట్ పెంచిందటవచ్చే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో.. ఎవరు ఓడుతారో..? అనే అంశం కంటే .. ఈటల వర్గానికి బీఫాములు వస్తాయా..? లేదంటే బండి సంజయ్ వర్గానికి దక్కుతాయా..? అనే ఆసక్తికర చర్చ మొదలైంది. ఎన్నికల హడావుడికి ప్రస్తుతం బ్రేక్ పడినప్పటికీ, ఈ రెండు వర్గాల మధ్య మొదలైన రగడ.. మరింత హీట్ పెంచుతోందట. మరి హుజూరాబాద్‌లో బీజేపీ టికెట్లు తమ వారికి ఇప్పించుకుని ఈటల పైచేయి సాధిస్తారా..? లేదంటే పార్టీ కోసం పని చేసినవారికి టికెట్లు అంటూ చెబుతున్న సంజయ్ వర్గం.. పైచేయి సాధిస్తుందా..? అనేది చూడాలి. అసలు స్థానిక సంస్థల ఎన్నికల కంటే బండి వర్సెస్ ఈటల వర్గాల అంశమే ఇప్పుడు కరీంనగర్ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారిందట.

## నందినగర్ లో వార్ రూమ్..

హైదరాబాద్, అక్టోబరు 17, (న్యూస్ పల్స్)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను బిఅరెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎట్టి పరిస్థితుల్లో జూబ్లీహిల్స్‌లో గెలవాలని బీఅరెస్ వార్ రూమ్ నుంచి నేతలకు, ఇన్చార్జ్‌లకు దిశా నిర్దేశం చేస్తున్నారు. వార్ రూమ్ నుంచి ఎవరెవరు మానిటరింగ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తున్న ఇన్చార్జ్‌లకు ఇచ్చిన టాస్క్ ఏంటి..? జూబ్లీహిల్స్‌లో కారు ప్రచార వ్యూహంపై.. ప్రత్యేక కథనం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుపై ప్రత్యేక దృష్టి పెట్టింది. నంది నగర్‌లోని కేసీఆర్ నివాసంలో వార్ రూమ్‌ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచార వ్యూహాలను అక్కడి నుంచే అమలు చేస్తూ ఇన్చార్జ్‌లకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఒక్కో డివిజన్‌కు ఒక ఇన్చార్జ్‌ని ఇప్పటికే నియమించిన పార్టీ.. మరో 55 మంది ఇన్చార్జ్‌లను బూతుల వారిగా నియమించింది.55 మంది ఇన్చార్జ్‌లతో పాటు వివిధ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు సైతం తరలివచ్చి ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. లోకల్ లీడర్లను కలుపుకొని వెళ్లి ప్రచారంలో పాల్గొనేలా ప్రణాళిక సిద్ధం చేశారు. లోకల్ లీడర్లను కలుపుకొని వెళ్లకపోతే ఓటర్లకు, లీడర్లకు మధ్య గ్యాప్ ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి స్థానిక కేడర్‌కే ఫస్ట్ ప్రయారిటీ ఇస్తూ వాళ్లతో ప్రచారం చేసేలా షెడ్యూల్ ని ఖరారు చేశారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలను కలిసేలా ప్లాన్ చేస్తున్నారు. ముఖ్యంగా.. బస్తీలపై ఎక్కువ దృష్టి పెట్టేలా వ్యూహ రచన చేస్తున్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఏ విధంగా అయితే ఫార్ములాను అమలు చేసిందో అదే ఫార్ములాను జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అమలు చేయాలని డిసైడ్ అయింది గులాబీ అధిష్టానం. అందులో భాగంగానే నందినగర్‌లో ఏర్పాటు చేసిన వార్ రూమ్ లో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు పార్టీ సీనియర్ నేతలు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ ,మహమ్మద్ అలీ, పద్మారావు గౌడ్ వార్ రూమ్ ఇన్చార్జ్‌లుగా ఉన్నారు. ఎప్పటికప్పుడు జూబ్లీహిల్స్‌లో ప్రచార సరళిని, జనాల నాడీని విశ్లేషిస్తూ వ్యూహాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా..కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగానే ప్రతి గడపకి కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు సంబంధించిన బాకీ కార్డ్ లను పంపిణీ చేస్తున్నారు బిఆర్ఎస్ నేతలు. గతంలో బీఆర్ఎస్ చేసిన పనులకు.. ఇప్పుడు కాంగ్రెస్ పాలనకు తేడా చూపుతూ ప్రజల మద్దతు కూడగట్టాలని చూస్తోంది.

## రేవంత్ సర్కార్ ను ముంచుతున్న ఇగోలు

హైదరాబాద్, అక్టోబరు 17, (న్యూస్ పల్స్)అందరూ సీనియర్ లీడర్లే. గతంలో మంత్రులుగా పని చేసిన వాళ్లు కొందరు.. కొత్తగా అమాత్య పదవిలో కొనసాగుతున్న వాళ్లు ఇంకొందరు. కానీ సీనియర్ల మధ్య ఇగో పంచాయితీ. జూనియర్లు అంటే చిన్న చూపు అన్నట్లుగా ఉందట.. తెలంగాణ క్యాబినెట్ మినిస్టర్ల లొల్లి. ఒక మంత్రి అయిపోగానే మరో మంత్రి రచ్చకెక్కి ఇష్యూ చేస్తుండటంతో..ప్రభుత్వం, పార్టీకి డ్యామేజ్ జరుగుతుందని సీఎం రేవంత్ సీరియస్ అవుతున్నారట. ఇలా అయితే కుదరదు. ఇక నుంచి యాక్షనే అంటున్నారట. మంత్రులను గాడిన పెట్టేందుకు సీఎం రేవంత్ ఏం చేయబోతున్నారు? అమాత్యులపై చర్యలు అంటే ఎలా ఉండబోతున్నాయి?తెలంగాణలో మంత్రుల మధ్య కొట్లాటలు.. ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి పరువు సమస్యగా మారాయి. రెండేళ్లైనా నిండక ముందే..మంత్రులు గొడవలకు దిగడం.. సర్కార్ ఇమేజ్‌కు డ్యామేజ్ చేస్తుందని టాక్. అమాత్యుల గిల్లి కజ్జాలపై సీరియస్‌గా ఉన్న సీఎం రేవంత్..మంత్రులను గాడిన పెట్టడంపై దృష్టి పెట్టారట. మొన్న పొన్నం, అడ్లూరి..నిన్న కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి..ఇప్పుడు వివేక్ ఎంట్రీతో..అడ్లూరితో వివాదంపై రచ్చ.ఇలా రోజుకో ఇద్దరు మంత్రుల వివాదం న్యూస్ హెడ్‌లైన్‌గా మారి ప్రభుత్వానికి హెడెక్‌గా మారిందట. పైగా డైరెక్టుగా అధిష్టానం పెద్దలకే ఒకరిపై మరొకరు కంప్లైంట్ చేసుకుంటుండటం కూడా ప్రభుత్వాన్ని బజారున పడేస్తుందన్న భావనలో ఉన్నారట సీఎం రేవంత్. ఈ క్రమంలోనే కాంట్రవర్సీకి కేరాఫ్‌గా ఉంటున్న మంత్రుల తీరుపై ఆగ్రహంగా ఉన్న ముఖ్యమంత్రి..తీరు మార్చుకోవాలని సూచించారట.మంత్రుల మధ్య అభిప్రాయ బేధాలు ఉంటే..ఇంటర్నల్‌గా డిస్కస్ చేసుకోవాలి కానీ.. మీడియాకెక్కి రచ్చ చేస్తుంటే ప్రభుత్వం పరువు పోతుందని..ఓ సీనియర్ మంత్రి వాపోయినట్లు టాక్. ప్రతిపక్షాల ముందు చులకన కావొస్తుందని సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆగ్రహంగా ఉన్నారట. మంత్రులకు అనుమానాలు, అపోహలు ఉంటే..నేరుగా తనతో మాట్లాడొచ్చని..అలా కాకుండా..ఒకరిని ఒకరు టార్గెట్ చేసుకోవడం ఏంటని..క్లాస్ తీసుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.సేమ్ టైమ్ వివాదాస్పద మంత్రులపై యాక్షన్ తప్పదని చెప్పకనే చెప్పారట ముఖ్యమంత్రి. నిత్యం ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేస్తూ..ఏదో ఒక వివాదంతో మీడియాకు ఎక్కుతున్న మంత్రులపై వేటు తప్పదని అంటున్నారట.

అందులో భాగంగానే వివాదాస్పద మంత్రుల శాఖలపై సీఎంవో నిఘా పెట్టిందట. ఈ క్రమంలోనే కొండా సురేఖ శాఖలోని ఓఎస్డీని తప్పించారని అంటున్నారు. కాంట్రవర్సీల్లో నిలుస్తున్న మంత్రులను కూడా తప్పించేందుకు కూడా వెనకాడబోమంటున్నారట.స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత క్యాబినెట్‌లో ఖాళీగా ఉన్న మిగిలిన మూడు పోస్టులు భర్తీ చేసేప్పుడు..ఇప్పుడున్న క్యాబినెట్ మంత్రుల్లో కూడా మార్పులు చేర్పులు ఉంటాయట. అవసరమైతే కొందరు మంత్రులను తప్పించడమో .. లేకపోతే శాఖలను మార్చడమో చేయాలని భావిస్తున్నారట. ఇదే విషయాన్ని మంత్రులకు సుతిమెత్తంగా సీఎం రేవంత్ వివరించారన్న టాక్ సెక్రటేరియట్ వర్గాల్లో వినిపిస్తోంది.ఏదేమైనా మంత్రుల ఆధిపత్య పోరు తలనొప్పిగా మారుతుండటంతో పాటు..జనరల్ ఎలక్షన్ రేసు మొదలవుతున్న టైమ్‌లో ఇలాంటి విషయాల్లో ఏ మాత్రం జాప్యం చేయొద్దని సీఎం రేవంత్ ఫిక్స్ అయ్యారట. మరి ముఖ్యమంత్రి అల్టిమేటంతో అమాత్యుల తీరు మారేనా? లేకపోతే ఇలాగే గ్రూప్‌వార్‌ను కంటిన్యూ చేస్తారా అనేది చూడాలి.

## పాఠశాల విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కల్పించిన 108 ఎమర్జెన్సీ టీం

### -ప్రయోగాత్మకంగా వైద్య పరికరాల ద్వారా వివరించిన 108 మెడికల్ టెక్నీషియన్స్

మంథని ,మంథని 108 ఎమర్జెన్సీ టీం ద్వారా శుక్రవారంమంథని బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పాఠశాల విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు సిపిఆర్ ( కార్డియో పల్మనరీ రి సస్టియేషన్) గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఒక వ్యక్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళినప్పుడు ఏ విధంగా సిపిఆర్ చేయాలో ప్రయోగాత్మకంగా వైద్య పరికరాల ద్వారా వివరిస్తూ విశ్లేషించారు. ఎటువంటి పరిస్థితుల్లో 108కి కాల్ చేయాలి 108 లో జరిగే పూర్వ ప్రాథమిక చికిత్స గురించి కూడా విద్యార్థులకు వివరించారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన వ్యక్తి కోసం 108 కి కాల్ చేసేముందు వారి సంబంధిత వ్యక్తులు ఏ విధంగా వారికి ట్రీట్మెంట్ చేయాలి 108 వచ్చిన తర్వాత ఏ విధంగా చికిత్స చేయడం జరుగుతుంది అనేది క్లుప్తంగా వివరించారు. గతంలో మంథని మండలం బట్టుపల్లి గ్రామానికి చెందిన అడిగొప్పుల రాజమ్మ (85) అనే వృద్ధురాలు ప్రమాదవశాత్తు ఇంటి అవసరాలనిమిత్తం వినియోగించే డీజిల్ సేవించడంతో గ్రామస్తులు వెంటనే 108 సిబ్బంది సమాచారం అందించారు.ప్రాథమిక చికిత్స అందించిన అనంతరంమెరుగైన చికిత్సల నిమిత్తం గోదావరిఖనిప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించే క్రమంలో వృద్ధురాలికి ఒక్కసారిగా శ్వాసఆగిపోవడంతో వెంటనే సిబ్బంది టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్ పేషెంట్ కు సిపిఆర్ అందించి ప్రాణాపాయం నుండి కాపాడిన సంఘటనను విద్యార్థులుకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ వంశీధర్ రెడ్డి, నిమ్మతి శ్రీనివాస్, పైలట్ తోట రాజేందర్ మరియు గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుదాడి సుమలత, ఉపాధ్యాయులు దొంతుల కుమార్,గీట్ల భరత్ రెడ్డి, ఉమా మహేష్, శంకరయ్య, కృష్ణారెడ్డి తో పాటు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల సాధనకై బందు పిలుపును విజయవంతం చేయాలి

### పెగడపల్లి మండల బీసీ సంఘం అధ్యక్షులు నీరటి రాజ్ కుమార్

పెగడపల్లి (ధర్మపురి) :జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో నేడు తలపెట్టిన బంధును విజయవంతం చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం పెగడపల్లి మండల అధ్యక్షులు నీరటి రాజ్ కుమార్ గురువారం పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు నేడు తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈనెల 18న రాష్ట్రవ్యాప్త బందుకు మద్దతుగా బీసీ కుల బంధువులు బీసీ జనాభా కు అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లకు సాధించుకునేందుకు మండలంలోని బీసీ కుల బాంధవులు రాజకీయ పార్టీలకు అతీతంగా బందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో కొందరు రిజర్వేషన్లు వ్యతిరేకులు హైకోర్టు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి బీసీలకు జనాభా ప్రాతిపదికన రావలసిన రిజర్వేషన్ల హక్కులను అడ్డుకుంటున్నారని, బీసీలకు జనాభా ప్రకారం బిసిలు 65 శాతం ఉన్నారని, బిసిలకు 65% రిజర్వేషన్ ఇవ్వాలని బీసీల తరఫున డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. మండలంలోని వ్యాపార సముదాయాలు, పాఠశాలలు, వివిధ రంగాల వారు, బందుకు మద్దతుగా స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు మూసివేయాలని ఈ సందర్భంగా తెలిపారు

## నెగిటివ్ ప్రచారమే అస్త్రం

హైదరాబాద్, అక్టోబరు 17, (న్యూస్ పల్స్)హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక నియోజకవర్గం జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక బరిలో ప్రధాన పార్టీలన్నీ తమ శక్తిని ప్రదర్శిస్తున్నాయి. నవంబర్ 11న జరగనున్న పోలింగ్ దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటివరకు మూడురోజుల్లోనే 33 నామినేషన్లు దాఖలు కావడం ఎన్నికల వేడిని స్పష్టంగా చూపిస్తోంది.జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం. మాగంటి గోపీనాథ్ మరణంతో ఎన్నిక వచ్చింది. ఈసారి బీఆర్ఎస్ మాగంటి సునీతను బరిలో దించింది. అందరికన్నా ముందే అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలో ముందు ఉంది. పార్టీలో కీలక నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఆమె తరఫున బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు. బీఆర్ఎస్ ప్రధాన వ్యూహం.. ‘స్థిరత్వం, స్థానిక అభివృద్ధి‘ అనే అంశాలపై ప్రజల్లో నమ్మకం కల్పించడం. అదే సమయంలో నకిలీ ఓట్ల వ్యవహారంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి రాజకీయ అజెండాను మలచిందిమాజీ ఎంఐఎం అభ్యర్థి నవీన్ యాదవ్ ఇప్పుడు కాంగ్రెస్ తరఫున బరిలో దిగుతున్నారు. నియోజకవర్గంలో యువత, బీసీ వర్గాలపై పెద్దగా దృష్టి పెట్టిన ఆయనకు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ బలమైన మద్దతు అందిస్తున్నారు. కాంగ్రెస్ వ్యూహం సులభం.. “భారాస పాలనలో అసమానతలు, అవినీతి, నిరుద్యోగం” అనే అంశాలను ప్రజల ముందుంచి స్వరూప మార్పు అవసరమని ప్రజా ప్రచారం.భారతీయ జనతా పార్టీ నుంచి లంకల దీపక్ మళ్లీ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమి ఎదురైనా, ఈసారి జాతీయ నాయకత్వం మద్దతుతో ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు.భాజపా వ్యూహం.. ‘రెండు పార్టీల దుర్వినియోగం మధ్య శుభ్రపాలన ప్రత్యామ్నాయం‘ అనే కథనంపై ఆధారపడి ఉంది. కేంద్రమంత్రులు రాబోయే రోజుల్లో ప్రచార బరిలోకి దిగనున్నట్టు సమాచారం.రీజనల్ రింగ్ రోడ్ నిర్వాసితులు, నిరుద్యోగులు, బీసీ రిజర్వేషన్ ఉద్యమకారులు కూడా నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. వీరి దాఖలాలు అధికార పక్షాలపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. ప్రజాస్వామ్య హక్కుల ప్రాతిపదికన వీరి ప్రయత్నం ఈ ఎన్నికను మరింత ఉత్కంఠభరితంగా మార్చుతోంది.కాంగ్రెస్ నకిలీ ఓట్లతో గెలవాలని చూస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఆ ఓట్లు గత ప్రభుత్వ కాలంలో బీఆర్ఎస్ చేర్చినవే అని కాంగ్రెస్ తిప్పి కొడుతోంది. ఇక బీజేపీ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని ఆరోపిస్తోంది. ఈ మాటల యుద్ధం ప్రస్తుతానికి ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది. సోషల్ మీడియాలో నాయకుల ప్రత్యుత్తరాలు, రోడ్‌షోల్లో హోరెత్తే నినాదాలు ఎన్నిక వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి.

## బీసీల పట్ల బిజెపి, బిఆర్ఎస్ పార్టీల కపట ప్రేమ

### పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి ,బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ ఈనెల 18న బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు. శుక్రవారం ఆయన కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు పెరగాలని బీసీ కుల గణన నిర్వహించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ నినాదంగా పెట్టుకుందని చెప్పారు. 18న జరిగే బందులో పెద్దపెల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ ఆమోదానికి పంపితే తగిన స్పందన రాలేదని తెలిపారు. ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో ధర్నా నిర్వహించిన ప్పటికీ కేంద్రం నుండి ఫలితం శూన్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్ల పెంపు పట్ల ఇష్టం లేదన్నారు. రాష్టానికి సంబంధించిన ఎనిమిది మంది ఎంపీలు, ఇందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బిల్లు ఆమోదానికి గవర్నర్ ను ఒప్పించలేకపోతున్నారని తెలిపారు. బిజెపి తీరు ఇలా ఉండగా, గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి బీఆర్ఎస్ పార్టీ తగ్గించిందని, ప్రస్తుతం ఈ రెండు పార్టీలు బీసీల పట్ల చూపుతున్న కపట ప్రేమను ప్రజలు గమనించాల ని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి,కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు గాజనావేన సదయ్య, ఓదెల మల్లికార్జున స్వామి డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు మాజీ జడ్పీటీసీ లంక సదయ్యలు, మాజీ ఎంపీపీలు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా మృతి చెందిన సనాధుల వివేక్..

### గురుకుల పాఠశాల ఆవరణలో పరిశీలించిన అధికారులు

హుస్నాబాద్ , హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సనాదుల వివేక్ ఈ నెల 7న పాఠశాల ఆవరణలో అనుమానాస్పదంగా మృతి చెందగా, శుక్రవారం జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ జి. సునీల్ కుమార్ బాబు, సభ్యులు పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సంఘటనపై జిల్లా కలెక్టర్, సీపీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు,తొ కలిసి ఏసీపీ సంబంధిత అధికారులు మరియు బాధిత తల్లితండ్రులను, తరగతి విద్యార్థులను విచారించారు. అనంతరం ఎస్సీ కమిషన్ డైరెక్టర్ జి. సునీల్ కుమార్ బాబు మీడియాతో మాట్లాడుతూ విచారణ నడుస్తుందని, పూర్తి నివేదిక ఇవ్వడానికి ఒక నెల రోజుల సమయం పడుతుందని, అదేవిధంగా సంఘటన స్థలాన్ని కలెక్టర్, పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని అన్ఆరు.అనుమానాస్పదంగా కనిపించిన ప్రతి విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, విచారణ అనంతరం దోషులను నిర్ధారించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగానికి పలు ఆదేశాలను జారీ చేశామని, తీసుకునే చర్యలను గురించి వారంలోగా తెలియజేస్తామని తెలిపారు. అలాగే ఎక్కడైన లోటుపాట్లు ఉంటే తప్పకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, హుస్నాబాద్ ఆర్డీవో, డీఎస్పీ, మెడికల్ సూపరింటెండెంట్, విద్యాలయ ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మీ జుట్టు ఒత్తుగా మరియు పొడవుగా పెరగడానికి రైస్ వాటర్ ఎలా ఉపయోగించాలో మీకు తెలుసా



ఇంట్లోనే జుట్టు సంరక్షణ జుట్టు సంబంధిత సమస్యల నుండి మీరు సులభంగా వదిలించుకోవడానికి ఇక్కడ 5 మార్గాలు ఉన్నాయి. ఈ పద్ధతి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది, దీనిని జుట్టుకు అమృతం అని కూడా పిలుస్తారు. ప్రత్యేక నీటితో జుట్టును ఎలా మృదువుగా చేయాలో ఇక్కడ తెలుసుకోండి. జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి మనం ఏమి చేయము, కొన్నిసార్లు గుడ్డు హెయిర్ మాస్క్‌ని సిద్ధం చేయండి లేదా మెహందీ లేదా మెంగిదాట్ చికిత్సతో పోషణ చేయండి. అయినప్పటికీ, జుట్టులో గుర్తించదగిన తేడా లేదు. సరికాని పోషకాహారం కాకుండా, అసలైన జుట్టు సమస్య గురించి తెలియకుండా అకస్మాత్తుగా చికిత్స చేయడం కూడా ఒక కారణం. పితృ పక్షంలో చంద్ర గ్రహణం: ప్రాముఖ్యత మరియు ఆచారాలు, గ్రహణ సమయంలో పిండ ప్రధానం చేయవచ్చా? ఈ చికిత్సలన్నింటినీ పక్కన పెడితే, జుట్టును మృదువుగా మరియు దృఢంగా మార్చుకోవడానికి ఇక్కడ ఒక సులభమైన మార్గం ఉంది. ఇది బియ్యం నీరు, జుట్టును బలోపేతం చేసే ఈ మార్గం శతాబ్దాల నాటిది. పరిశోధన ప్రకారం, జపనీస్ మహిళలు వెంట్రుకలు వేగంగా మరియు మందంగా పెరగడానికి బియ్యం నీటిని ఉపయోగించారు. శాస్త్రవేత్తలు నిర్వహించిన ఒక పరిశోధన ప్రకారం, బియ్యం నీటిలో ఉండే ఇనోసిటాల్ అనే పదార్థం దెబ్బతిన్న జుట్టును వేగంగా రిపేర్ చేయడానికి ప్రోత్సహిస్తుంది, ఇది శిరోజాలను ఆరోగ్యవంతంగా చేస్తుంది. జుట్టుకు చాలా ప్రయోజనాలు ఉంటాయి కొరియన్ గ్లాస్ స్కిన్ పొందడానికి రైస్ వాటర్ మరియు పేస్ట్ యొక్క వివిధ ఉపయోగాలు గురించి మీరు విని ఉండవచ్చు. ఇది జుట్టుకు ఎంత మేలు చేస్తుందో చర్మానికి కూడా అంతే మేలు చేస్తుంది. పరిశోధన ప్రకారం, బియ్యం నీరు దెబ్బతిన్న జుట్టును రిపేర్ చేస్తుంది, దానిని బలపరుస్తుంది మరియు మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. చాలా ప్రయోజనాలతో, మీరు బియ్యం నీటిని 5 మార్గాల్లో ఉపయోగించవచ్చు. నేటి రాశి ఫలాలు: ఈరోజు తులా రాశివారికి అదృష్టం మీకు అనుకూలంగా ఉంటుంది రైస్ వాటర్ స్ప్రే మీరు బియ్యం కడిగిన నీటిని స్ప్రే బాటిల్‌లో ఉంచండి. ఇప్పుడు ఈ నీటిని మీ జుట్టు మరియు స్కాల్ప్‌కు అప్లై చేసి రోజూ స్క్రబ్ చేయండి. ఇది జుట్టు పెరుగుదలను పెంచుతుంది మరియు శిరోజాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. రైస్ వాటర్ షాంపూ తయారు చేయడం ఇలా మీ ఇంట్లో డబ్బు సమస్యలను తగ్గించుకోవాలనుకుంటున్నారా? అప్పుడు వాస్తు ప్రకారం 'ఇలా' చేయండి. మీరు ఏ షాంపూ వాడుతున్నారో అది మరింత పవర్ ఫుల్ గా తయారవుతుందని మీకు తెలుసా? దీని కోసం, మీరు చేయాల్సిందల్లా బియ్యం నీటిలో కొంచెం షాంపూ కలపండి, ఆపై ఈ మిక్సర్‌తో మీ జుట్టును కడగాలి. అంతే, మీ జుట్టు సిల్కీగా మరియు మెరిసేలా మారుతుంది. ఈ విధంగా మీ జుట్టును శుభ్రంగా ఉంచండి మీరు మీ షాంపూలో బియ్యం నీటిని ఉపయోగించకూడదనుకుంటే, మీ జుట్టును కడగడానికి ఈ నీటిని ఉపయోగించవచ్చు. ఇది జుట్టుకు కండిషన్డ్ లుక్‌ని ఇస్తుంది మరియు పొడిని తొలగిస్తుంది. తల దురద నుంచి ఉపశమనం లభిస్తుంది జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే, ఒక గిన్నెలో బియ్యం నీళ్లను నింపండి, ఇప్పుడు మీ జుట్టును అందులో నానబెట్టి, కాసేపు అలాగే ఉంచుకోండి. ఇది డ్రై హెయిర్‌తో పాటు చుండ్రు మరియు దురద స్కాల్ప్‌ను తొలగిస్తుంది. హెయిర్ స్పా ఇలా జరుగుతుంది మీరు పార్లర్‌లో హెయిర్ స్పా కోసం కనీసం రూ. 1000 ఖర్చు చేస్తారు. ఇప్పుడు అదే ట్రీట్ మెంట్ ను ఇంట్లో ఉచితంగా పొందితే ఎలా ఉంటుంది? దీని కోసం బియ్యం నీళ్లలో పెరుగు, కొబ్బరినూనె కలిపి అప్లై చేయాలి. ఇది జుట్టుకు పోషణ అందించడంతో పాటు చిట్లకుండా చేయడంలో సహాయపడుతుంది.

# ఉల్లిపాయ పొట్టును పారేయకండి..ఇలా చేస్తే జుట్టు రాలడం ఆపి, ఒత్తుగా పెరుగుతుంది

తరచుగా మహిళలు ఉల్లిపాయ పొట్టును వంట చేసేటప్పుడు వాటిని పనికిరానిదిగా భావించి చెత్తబుట్టలో వేస్తారు. కానీ ఉల్లిపాయ తొక్కలు ఆరోగ్యానికి మాత్రమే కాకుండా మీ జుట్టు సంరక్షణకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయని మీకు తెలుసా. ఎందుకంటే ఉల్లిపాయ పోషకాల గని. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. అదే విధంగా ఉల్లిపాయ పొట్టులో కూడా శక్తివంతమైన ఫ్లేవనాయిడ్లు, క్వెర్సెటిన్, ఎల్-ట్రిప్టోఫాన్, కాల్షియం, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ సి మరియు విటమిన్ ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు సంబంధిత సమస్యలను తొలగించి జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. జుట్టు పొడవుగా మరియు మెరుస్తూ ఉండటానికి ఉల్లిపాయ తొక్కలను ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం. ఉన్ని అప్పం లేకుండా ఓనం అసంపూర్ణం..ఈ స్వీట్ తో ఓనం మరింత స్పెషల్ జుట్టు సంరక్షణలో ఉల్లిపాయ పొట్టు ఏవిధంగా సహాయపడుతుంది ఉల్లిపాయ తొక్కలు జుట్టు రాలడాన్ని ఆపుతాయి ఉల్లిపాయ తొక్కలను నీటిలో ఉడకబెట్టి, చల్లార్చి, ఆపై ఈ నీటితో తలపై కొంత సమయం పాటు మసాజ్ చేసిన తర్వాత, జుట్టును కడగాలి. ఇది చుండ్రు సమస్యను తొలగిస్తుంది, ఇది కాకుండా, కలబందను ఉల్లిపాయ తొక్క నీటిలో కలిపి అప్లై చేయండి. ఇది చుండ్రును పోగొట్టడమే కాకుండా జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. అలాగే ఉల్లిపాయ పొట్టును మిక్సీలో మెత్తగా రుబ్బుకుని, కలబందతో కలిపి అప్లై చేసుకోవచ్చు. హెయిర్ టోనర్ ఈ నెలలో మాలవ్య రాజయోగం వల్ల ఈ రాశుల వారికి ధనాన్ని, అదృష్టాన్ని ప్రసాదిస్తుంది.! ఆస్తులు, కొత్త వాహనాలు మీ పొడి మరియు నిర్జీవమైన జుట్టుతో మీరు ఇబ్బంది పడుతుంటే, మీరు ఉల్లిపాయ తొక్కలను హెయిర్ టోనర్‌గా ఉపయోగించవచ్చు. ఈ ఉల్లిపాయ టోనర్‌ను తయారు చేయడానికి, ఉల్లిపాయ పొట్టును వాటి రంగు గోధుమ రంగులోకి వచ్చే వరకు నీటిలో ఉడకబెట్టండి. జుట్టు పెరుగుదల ఉల్లిపాయ తొక్కతో టీ తయారు చేసి, దానితో మీ జుట్టును శుభ్రం చేసుకోండి. ఉల్లిపాయ తొక్కలు జుట్టు మీద ఎఫెక్టివ్ గా పనిచేస్తాయి. ఇందులో చాలా ఎక్కువ మొత్తంలో సల్ఫర్ ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఏర్పడటానికి సహాయపడుతుంది, ఇది జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. మీ ఇంట్లో డబ్బు సమస్యలను తగ్గించుకోవాలనుకుంటున్నారా? అప్పుడు వాస్తు ప్రకారం 'ఇలా' చేయండి. జుట్టు రంగు మీ జుట్టు అకాలంగా బూడిద రంగులోకి మారడం ప్రారంభించినట్లయితే, ఉల్లిపాయ పొట్టు కూడా దీనికి పరిష్కారాన్ని కలిగి ఉంటాయి. ఉల్లిపాయ పొట్టులు జుట్టు పెరుగుదలను పెంచడమే కాకుండా మంచి సహజమైన హెయిర్ డైగా కూడా పనిచేస్తాయి. దీని కారణంగా జుట్టు బంగారు గోధుమ రంగును పొందుతుంది. దీన్ని చేయడానికి, ఉల్లిపాయ తొక్కలను నీటిలో ఒక భాగానికి వేసి సుమారు గంటసేపు ఉడకబెట్టండి. దీని తరువాత, రాత్రిపూట చల్లబరచడానికి వదిలివేయండి. మరుసటి రోజు ఈ నీటిని ఫిల్టర్ చేసి జుట్టుకు పట్టించాలి. జుట్టు కడగడానికి ముందు 30 నిమిషాలు ఆరనివ్వండి. ఒటలవతీబితిబవఎవనిబి చుండ్రును దూరం చేస్తుంది మారుతున్న వాతావరణంలో ప్రజలు తరచుగా చుండ్రు సమస్యను ఎదుర్కొంటారు. దీని కారణంగా జుట్టు వేగంగా రాలడం ప్రారంభమవుతుంది. అటువంటి పరిస్థితిలో, మీరు ఈ సమస్యను వదిలించుకోవడానికి ఉల్లిపాయ పొట్టు సహాయం తీసుకోవచ్చు. ఈ నివారణ కోసం, ఉల్లిపాయ పొట్టును నీటిలో బాగా ఉడకబెట్టి, ఫిల్టర్ చేసి చల్లబరచండి. నీరు చల్లబడినప్పుడు, ఈ నీటితో తలకు మసాజ్ చేసి జుట్టును కడగాలి. చర్మం కోసం ఉల్లిపాయ పొట్టు ఉల్లిపాయ తొక్కలో విటమిన్ ఎ, సి మరియు ఇ ఉంటాయి. కాబట్టి ఇది మీ చర్మానికి కూడా మేలు చేస్తుంది. ఉల్లిపాయ తొక్క నీటిలో శెనగపిండి మరియు చిటికెడు పసుపు వేసి పేస్ట్ చేయండి. దీన్ని మీ ముఖంపై 15 నుండి 20 నిమిషాల పాటు అప్లై చేసి, ఆపై మీ ముఖం కడగాలి. ఈ ప్యాక్‌ని వారానికి రెండు సార్లు వేసుకోవడం వల్ల ముఖంపై ఉన్న మచ్చలు తొలగిపోతాయి.





# పొరపాటున కూడా వీటిని నేరుగా ముఖంపై అప్లై చేయకండి, ఉన్న అందం కాస్తా పాడవుతుంది

మార్కెట్ నుండి వంటగది వరకు చాలా విషయాలు ఉన్నాయి, అవి మన చర్మానికి ప్రయోజనకరంగా మనం భావిస్తాం, అయితే వాటిని నేరుగా ముఖంపై ఉపయోగించడం వల్ల అందానికి బదులుగా చర్మానికి హాని కలుగుతుంది. మీ చర్మం పాడవకూడదని మీరు కూడా కోరుకుంటే, పొరపాటున కూడా ముఖానికి నేరుగా అప్లై చేయకూడని కొన్ని పదార్థాలను ఇక్కడ తెలియజేస్తున్నాము, వాటిపై జాగ్రత్తగా ఉండండి. మీ చర్మాన్ని కాపాడుకోండి. ఈ రాశుల వారు అన్నింటిలోనూ పర్ఫెక్ట్.ఇందులో మీ రాశి ఉందా? నిమ్మరసం తక్షణ గ్లో కోసం తరచుగా మనం నిమ్మరసం లేదా దాని పై తొక్కను ముఖంపై అప్లై చేస్తాము, కానీ నిజానికి ఇది చర్మానికి హాని కలిగిస్తుంది. పరిశోధన ప్రకారం, దీన్ని నేరుగా చర్మానికి పూయడం వల్ల చర్మం ఎర్రగా మారుతుంది మరియు దద్దుర్లు లేదా అలెర్జీలను పెంచుతుంది. కాబట్టి ఈ రెసిపీలో మరేదైనా మిక్స్ చేసినా నేరుగా ముఖానికి రాసుకోకండి. ఆవాల నూనె ఆవాల నూనెను పురాతన కాలం నుండి శరీరం మరియు ముఖానికి అప్లై చేయడానికి ఉపయోగిస్తున్నారు, దీనికి అనేక ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ ప్రయోజనాలతో వచ్చేది దాని ప్రతికూలతలను కూడా కలిగి ఉంటుంది. ప్రతి ఒక్కరి చర్మం రకం భిన్నంగా ఉంటుంది మరియు మీ చర్మంపై ప్రభావం చూపకపోతే మీ చర్మం నల్లగా మారే అవకాశం ఉంది. ఇది కాకుండా, ఎరుపు మొటిమలు మరియు మచ్చలు ఏర్పడవచ్చు. ఈ నెలలో మాలవ్య రాజయోగం వల్ల ఈ రాశుల వారికి ధనాన్ని, అదృష్టాన్ని ప్రసాదిస్తుంది.! ఆస్తులు, కొత్త వాహనాలు వెల్లుల్లి ఉపయోగం చర్మ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి మనం వంటగదిలోని కొన్ని వస్తువులను ఉపయోగించవచ్చు. నిపుణుల ప్రకారం, వెల్లుల్లిని నేరుగా ముఖంపై ఉపయోగిస్తే దద్దుర్లు, ఎగ్జిమా మరియు వాపులకు కారణమవుతాయి. కాబట్టి ముఖానికి ముఖ్యంగా వేడిలో వెల్లుల్లిని ఉపయోగించకండి. ఉప్పు వాడకం మీ ఇంట్లో డబ్బు సమస్యలను తగ్గించుకోవాలనుకుంటున్నారా? అప్పుడు వాస్తు ప్రకారం 'ఇలా' చేయండి.మీద చర్మం మిగిలిన శరీర భాగాల కంటే చాలా సున్నితంగా ఉంటుంది, అందుకే ఉప్పును ఉపయోగించడం వల్ల ముఖానికి హానికరం అని నిరూపించవచ్చు. చర్మవ్యాధి నిపుణులు ప్రకారం, చర్మాన్ని ఉప్పుతో స్క్రబ్ చేయడం లేదా ఉప్పు నీటిని ఉపయోగించడం వల్ల చర్మం పొడిబారుతుంది. దీని కారణంగా ముఖం మీద చుండ్రు లేదా దురద సమస్య పెరుగుతుంది. కాబట్టి ఉప్పు వాడకూడదు. బేకింగ్ సోడా ఇంటి నివారణలలో బేకింగ్ సోడాను ఉపయోగించడం గురించి మీరు విని ఉండవచ్చు


# గుండెపోటు మరియు కార్డియాక్ అరెస్ట్ మధ్య తేడా ఏమిటి?



ప్రపంచంలో మరణాలకు ప్రధాన కారణం గుండె సంబంధిత వ్యాధులు. గత దశాబ్ద కాలం వరకు వృద్ధులపై దాడి చేసే గుండె జబ్బులు ఇప్పుడు యువతతో పాటు ఆరోగ్యవంతులను కూడా ప్రభావితం చేస్తున్నాయి. ఈ మధ్యకాలంలో చాలా మంది సెలబ్రిటీలు గుండె జబ్బులతో చనిపోవడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ రోజుల్లో చాలా మంది అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. కానీ మనం ఒక వ్యాధి అని అనుకునేది కొన్నిసార్లు మరొకటి కావచ్చు. అదేవిధంగా, హార్ట్ ఎటాక్ మరియు కార్డియాక్ అరెస్ట్ గురించి ప్రజలు చాలా గందరగోళంగా ఉన్నారు. ఈ రెండింటి మధ్య తేడాను వారు నిజంగా గమనించరు. కానీ రెండింటి లక్షణాలు చాలా భిన్నంగా ఉంటాయి. అందువల్ల, రెండింటి మధ్య వ్యత్యాసాన్ని గమనించడం ముఖ్యం. ఈ వ్యత్యాసాన్ని గమనించినప్పుడు ఒక వ్యక్తి జీవించే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. స్ట్రెస్ (ఒత్తిడి) మంచిదే..వీర్య కణాల కదలికలను కార్డియాక్ అరెస్ట్ అంటే ఏమిటి? గుండె అకస్మాత్తుగా శరీరం చుట్టూ రక్తాన్ని పంప్ చేయడం ఆపివేయడాన్ని కార్డియాక్ అరెస్ట్ అంటారు. గుండె రక్తాన్ని పంప్ చేయడం ఆపివేసినప్పుడు, మెదడు ఆక్సిజన్‌ను కోల్పోతుంది. రోగి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగి ఉంటాడు మరియు అపస్మారక స్థితికి చేరుకుంటాడు. గుండెపోటు అంటే ఏమిటి? ధమని అకస్మాత్తుగా బ్లాక్ అయినప్పుడు గుండెపోటు వస్తుంది. గుండెకు రక్త ప్రసరణ పరిమితం చేయబడింది. ఈ అడ్డంకి ప్రధానంగా కొరోనరీ ధమనులలో ఫలకం ఏర్పడటం వలన ఏర్పడుతుంది. రక్తం గడ్డకట్టినప్పుడు, రక్త ప్రసరణ పూర్తిగా నిరోధించబడుతుంది. కార్డియాక్ అరెస్ట్ యొక్క లక్షణాలు అనేక కారణాల వల్ల కార్డియాక్ అరెస్ట్ సంభవించవచ్చు. వారిలో గుండెపోటు చాలా సాధారణం. కార్డియాక్ అరెస్ట్ కారణంగా, రోగి అకస్మాత్తుగా డిజ్జి మరియు మూర్ఛపోతాడు. తేలికపాటి ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అశాంతి, తల తిరగడం వంటి కొన్ని లక్షణాలు దాడికి ముందు కనిపిస్తాయి. గుండెపోటు లక్షణాలు గుండెపోటు అకస్మాత్తుగా వచ్చినప్పటికీ, దాని లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. దీన్ని ఎప్పుడూ విస్మరించవద్దు. మొదట, మైకము మొదలవుతుంది. అప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. ఎడమ చేయి నొప్పులు, చేతులు మరియు కాళ్ళు వాపు ఉంటాయి. బరువు, నొప్పి, వికారం, అజీర్ణం, పొత్తికడుపు నొప్పి, శ్వాస ఆడకపోవడం, చలికి చెమటలు పట్టడం, అలసట మరియు తల తిరగడం వంటి లక్షణాలు ఉంటాయి. కార్డియాక్ అరెస్ట్ అంటే గుండెపోటు ఒకటేనా? కార్డియాక్ అరెస్ట్ మరియు హార్ట్ ఎటాక్ రెండూ ఒకేలా కనిపిస్తాయి. అయితే ఈ రెండూ చాలా భిన్నమైనవి. గుండెపోటు, మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ అని పిలుస్తారు. గుండెకు రక్త ప్రసరణలో అకస్మాత్తుగా అంతరాయం ఏర్పడటాన్ని స్ట్రోక్ అంటారు. గుండె యొక్క ఒక భాగానికి రక్త ప్రవాహం తగ్గినప్పుడు లేదా లేనప్పుడు ఇన్ఫార్క్షన్ సంభవిస్తుంది. అంటే గుండె పని చేస్తున్నప్పటికీ సమర్థవంతంగా పని చేయడం లేదు. కార్డియాక్ అరెస్ట్‌లో, గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోతుంది. సాధారణంగా ఇది గుండె యొక్క 'ఎలక్ట్రికల్' వ్యవస్థలో సమస్య కారణంగా ఉంటుంది. గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు మెదడుతో సహా శరీరం అంతటా రక్తం ప్రవహించదు. ఇది సమస్యను పెంచుతుంది. మీ ప్రాణం కాపాడబడుతుందా? ఈ రెండు రకాలలో ప్రాణాలను రక్షించే అవకాశాలు భిన్నంగా ఉంటాయి. గుండె ఆగిపోవడంతో ఆసుపత్రికి చేరుకోలేని 90 మంది చనిపోయారు. కార్డియాక్ అరెస్ట్ జరగడానికి కొన్ని నిమిషాల ముందు అఖభీ చేస్తే, జీవించే అవకాశం రెండు నుండి మూడు శాతం పెరుగుతుంది. అయితే, గుండెపోటు తీవ్రత కొంచెం తక్కువగా ఉంటుంది. ఎందుకంటే అందులో బ్లాక్ చేయబడిన ధమని సరైన చికిత్సతో త్వరగా తెరవబడుతుంది.

# సీనియర్ సిటిజన్స్ కి ఆయుష్మాన్ భారత్‌లో ఉచిత చికిత్స !ఏజ్ లిమిట్?

నేటి వాతావరణంలో వృద్ధుల వైద్య ఖర్చులే పెద్దపీట వేస్తున్నాయి.. అయితే ఆ ఆందోళనలకు కాస్త ఉపశమనం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఉచిత చికిత్స పథకాన్ని ప్రకటించింది.. 70 ఏళ్లు పైబడిన పౌరులందరికీ కేబినెట్ ఆమోదం తెలిపింది. సంవత్సరానికి 5 లక్షల వరకు ఉచిత చికిత్స పొందవచ్చు. ఈ పథకం పొందడానికి ఆదాయం ప్రమాణం కాదు. 70 ఏళ్ల వృద్ధులందరినీ వివక్ష లేకుండా చూస్తామని ప్రకటించారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ.. ఆయుష్మాన్ భారత్ పథకం కింద 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స అందించాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ పథకం నుండి ఇప్పటికే లబ్ధి పొందుతున్న వారు చికిత్స కోసం రూ. .5 లక్షలు చెల్లించవచ్చు. పిల్లలు మొబైల్ ఫోన్ ముట్టకుండా టీచర్ చేసిన పనికి ప్రశంసలు కురిపిస్తున్నారు..అలాగే విమర్శలు కూడా.. ఈ నోటిఫికేషన్ వల్ల దేశవ్యాప్తంగా 4.5 కోట్ల కుటుంబాల్లోని 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు ప్రయోజనం చేకూరనుంది. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు అర్హులైన సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక గుర్తింపు కార్డును అందజేస్తామని కూడా మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పడం గమనార్హం. ఈ ఆయుష్మాన్ భారత్ పథకానికి ఎవరు అర్హులు? ప్రస్తుత నోటిఫికేషన్ ప్రకారం, 70 ఏళ్లు పైబడిన భారతీయ పౌరులందరూ దేశంలో ఉచిత చికిత్సకు అర్హులు. కుటుంబ ప్రాతిపదికన సంవత్సరానికి రూ.5 లక్షల విలువైన వైద్యం అందించబడుతుంది. అలాగే, ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన ఆరోగ్య బీమా పథకంలో భాగమైన 70 ఏళ్లు పైబడిన వారికి సంవత్సరానికి రూ. 5 లక్షల అదనపు చికిత్స ప్రయోజనం లభిస్తుంది. ఇది కుటుంబంలోని ఇతర సభ్యుల మధ్య పంచుకోకూడదు. ఆయుష్మాన్ భారత్ అనేది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ ప్రాయోజిత ఆరోగ్య బీమా పథకం. ప్రస్తుతం ఈ పథకం ద్వారా 12 కోట్ల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. దేశంలో ఆర్థికంగా వెనుకబడిన 40 శాతం మందికి ఈ పథకం పెద్ద ఊరటనిస్తుందని భావిస్తున్నారు. ఇతర బీమాలు ఉన్న వ్యక్తులు ఈ ప్లాన్‌ని పొందగలరా? నేటి రాశి ఫలాలు: ఈరోజు తులా రాశివారికి అదృష్టం మీకు అనుకూలంగా ఉంటుంది ప్రైవేట్ ఆరోగ్య బీమా లేదా రాష్ట్ర ప్రభుత్వ బీమా పథకం ఉన్న 70 ఏళ్లు పైబడిన వ్యక్తులు ఆయుష్మాన్ భారత్ ఉచిత చికిత్స ప్రయోజనాలను పొందవచ్చు. ఒక కుటుంబంలో 70 ఏళ్లు పైబడిన ఇద్దరు సభ్యులుంటే వారి మధ్య రూ.5 లక్షలు పంచుకుంటారు. ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా కుటుంబానికి రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందజేస్తుండగా, పెరుగుతున్న చికిత్స ఖర్చును దృష్టిలో ఉంచుకుని ఈ పథకం పరిధిని రూ.10 లక్షలకు రెట్టింపు చేయనున్నట్టు ఇటీవల చర్చ జరిగింది. కేంద్రం ఈ పథకం పరిధిని సాధారణ ప్రజలకు విస్తరింపజేస్తే, ఇది దేశంలోని 50 కోట్ల మంది ప్రజలకు మరియు 5 నుండి 7 కోట్ల మంది వృద్ధులకు (వృద్ధులకు) తీవ్రమైన వ్యాధుల చికిత్సలో భారీ ఉపశమనం అందిస్తుంది. ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డ్ యొక్క ప్రయోజనాలు బ్రేక్ ఫాస్ట్ కు భలే రుచిగా ఉంటుంది ఆయుష్మాన్ భారత్ కార్డ్ హోల్డర్లు రోగ నిర్ధారణ, వైద్య సంప్రదింపులు, ప్రీ-హాస్పిటలైజేషన్ సేవలు, ఎఅజ మరియు నాన్-ఎఅజ చికిత్స, వైద్య పరికరాలు, ప్రయోగశాల పరీక్షలు, పడక సౌకర్యాలు, ఆసుపత్రిలో ఆహారం మరియు పానీయాల సౌకర్యాలు మరియు డిశ్చార్జ్ తర్వాత 15 రోజువారీ వంటి అనేక రకాల చికిత్స సౌకర్యాలను పొందుతారు. చికిత్స ఖర్చులు కూడా ఈ పథకం కింద కవర్ చేయబడతాయి.



ఇయ్యాల తెలంగాణ



## ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్

విజయవాడ, అక్టోబరు 17, ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్'ను ప్రవేశపెట్టారు. ఈ యాప్ ద్వారా ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి .. అది నిజమైనదా కాదా తెలుసుకోవచ్చు. మద్యం షాపుల్లో అమ్మే ముందు బాటిళ్లను స్కాన్ చేయడం తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధనలు అమలు చేస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాల్లో పారదర్శకత పెంచి, నకిలీ మద్యం మాఫియాను నిర్మూలిస్తాయని ప్రభుత్వం చెబుతోంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఈ నిబంధనలు అక్టోబర్ 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా అమలు చేస్తున్నారు. కొత్త రూల్స్ ప్రకారం క్యూఆర్ కోడ్ స్కానింగ్ తప్పనిసరి చేశారు. ప్రతి మద్యం బాటిల్‌పై జియో-ట్యాగ్ చేసిన క్యూఆర్ కోడ్ ఉంటుంది. షాపుల్లో అమ్మే ముందు ఈ కోడ్‌ను స్కాన్ చేయాలి. ఇది బాటిల్ డిస్ట్రిబ్యూషన్, తయారీ, డెస్టినేషన్ వివరాలు చూపిస్తుంది. జియో-ట్యాగింగ్ వల్ల బాటిళ్లు నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే విక్రయించాల్సి ఉంటుంది. బెల్టు దుకాణాలకు మద్యం వెళ్లదు. వినియోగదారులు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా' యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, బాటిల్‌పై క్యూఆర్ కోడ్ స్కాన్ చేయవచ్చు. ఇది బాటిల్ ఆథెంటిక్ కాదా, మాన్యుఫాక్చర్ డేట్, ఎక్స్‌పైరీ, బ్యాచ్ నంబర్ వంటి వివరాలు చూపిస్తుంది. యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంది. మద్యం షాపుల లైసెన్స్ హోల్డర్లు స్కానింగ్ ప్రక్రియను అనుసరించకపోతే, లైసెన్స్ రద్దు, జరిమానాలు విధిస్తారు. ఇది రాష్ట్రంలోని 3,500కు పైగా మద్యం షాపులకు వర్తిస్తుంది. డిజిటల్ పేమెంట్ సిస్టమ్‌ను కూడా ఇంటిగ్రేట్ చేశారు. షాపుల్లో జఖఎ/ఖీఖీ కోడ్ ద్వారా పేమెంట్స్ చేయవచ్చు, కానీ ఇది క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో సంబంధం లేదు. ఏపీలో ఇటీవల నకిలీ లిక్కర్ తయారు చేసే ముఠా పట్టుబడింది. అందుకే ఈ యాప్ సాయంతో నకిలీ లిక్కర్ అనేది లేకుండా చేయాలని నిర్ణయించారు. ఈ నిబంధనలు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ టాస్క్ ఫోర్స్‌లు ఏర్పాటు చేసింది. షాపుల్లో స్కానర్లు, ట్రైనింగ్ ఇస్తున్నారు. వినియోగదారులు యాప్ డౌన్‌లోడ్ చేసి, ఫీడ్‌బ్యాక్ ఇవ్వవచ్చు. ఇది బ్లాక్ మార్కెట్, బెల్ట్ షాపులను అరికట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతుందని అధికారులు తెలిపారు.

## అనంతలో రేమండ్ గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు

అనంతపురం, అక్టోబరు 17,ఏపీలో మరో ప్రఖ్యాత సంస్థ పెట్టుబడులతో వచ్చింది. రేమండ్ గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో రెండు గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు స్థాపించనుంది. ఏరోస్పేస్ మరియు ఆటోమోటివ్ సెక్టార్లలో ఈ ప్రాజెక్టులు రూ. 1,000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్నాయి. ఇవి 5,400 ఉద్యోగాలు సృష్టిస్తాయి, రూ. 695 కోట్ల ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందనున్నాయి. రేమండ్ గ్రూప్ ఏరోస్పేస్, ఆటో కాంపోనెంట్లలో తన వ్యాపారాలను విస్తరిస్తోంది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ ఈ ప్రాజెక్టులకు ఇప్పటికే క్లియరెన్స్ ఇచ్చింది. మొత్తం రూ. 943 కోట్ల పెట్టుబడికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. 695 కోట్లకు పైగా ప్రోత్సాహకాలు ఇస్తుంది . ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ గుడిపల్లిలో, ఆటోమోటివ్ యూనిట్ టెకులోడు గ్రామంలో ఏర్పాటు కానున్నాయి ఏఐ మైని ప్రెసిషన్ టెక్నాలజీ కింద రూ. 430 కోట్ల పెట్టుబడితో స్థాపిస్తారు. ఈ ప్రాజెక్టు 4,096 మందికి నేరుగా ఉద్యోగాలు కల్పిస్తుంది. ఏఐ మైని గ్లోబల్ ఏరోస్పేస్ కింద 47 ఎకరాల్లో రూ. 510 కోట్ల పెట్టుబడితో నిర్మాణం జరుగుతుంది. 1,400 ఉద్యోగాలు సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్టులు రేమండ్ గ్రూప్‌ను హై-ప్రెసిషన్ ఇంజినీరింగ్, ఆటో మరియు ఏరోస్పేస్ కాంపోనెంట్లలో మరింత బలోపేతం చేస్తాయి. 2023లో మైని ప్రెసిషన్ ప్రొడక్ట్స్ మెజారిటీ స్టేక్ కొనుగోలు చేసి, రేమండ్ గ్రూప్ ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్‌లోకి అడుగుపెట్టింది. 1973లో స్థాపించబడిన మైని ప్రెసిషన్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఆటోమోటివ్ మరియు ఇండస్ట్రియల్ కాంపోనెంట్ల మాన్యుఫాక్చరింగ్‌లో బలమైన వారసత్వం కలిగి ఉంది. 2004లో ఏరోస్పేస్‌లోకి అడుగుపెట్టి, గ్లోబల్ ఎయిర్‌క్రాఫ్ట్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్లకు మిషన్-క్రిటికల్ కాంపోనెంట్లు సరఫరా చేస్తోంది. ఏఐ మైని గ్లోబల్ ఏరోస్పేస్ లిమిటెడ్ ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్, ప్రెసిషన్ ఇంజినీరింగ్, హై-కాంప్లెక్సిటీ కాంపోనెంట్లు తయారీలో గ్లోబల్ ౖఇఓబ , టియర్-ఎ సప్లయర్లకు విశ్వసనీయ పేరు. ఈ ప్రాజెక్ట్‌కు అనంతపురం ఎంపిక కావడంలో కీలక పాత్ర పోషించింది ంఖ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు. టెక్స్‌టైల్ రాజు రేమండ్, ఇప్పుడు అనంతపురం నుంచి ప్రపంచానికి హై-టెక్ భాగాలను పంపించబోతున్నది. ఇది కేవలం ఒక వెయ్యికోట్ల పెట్టుబడి కాదు?ఇది ంఖ భవిష్యత్తుపై, మౌలిక సదుపాయాలపై, యువతపై రేమండ్ నమ్మకం. సాంప్రదాయేతర రంగాల్లో ఉపాధి అవకాశాలు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊపునిచ్చే శక్తి, మరియు అనంతపురాన్ని దేశంలోనే ఒక ఏరోస్పేస్-ఆటోమోటివ్ హబ్‌గా తీర్చిదిద్దే శక్తివంతమైన అడుగుగా భావిస్తున్నారు.

## మాంస విక్రయాలకుకొత్త లైసెన్సింగ్ విధానం

ఏలూరు, అక్టోబరు 17 ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. చికెన్ షాపులు, విక్రయాలకు సంబంధించిన అంశంపై ఒక నిర్ణయానికి వచ్చింది. చికెన్ విక్రయాల్లో అక్రమాలను అరికట్టేందుకు కొత్త లైసెన్సింగ్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ చికెన్ వ్యాపారంలో పారదర్శకతను పెంచేందుకు లైసెన్సింగ్ విధానాన్ని ప్రవేశపెడుతోంది. దీని ద్వారా ప్రతి చికెన్ దుకాణానికి లైసెన్స్ తప్పనిసరి. ఈ లైసెన్సు ద్వారా కోళ్ల సప్లై చైన్ ను పూర్తిగా పర్యవేక్షించవచ్చు. పౌల్ట్రీ ఫారాల నుంచి కోళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? షాపుల యజమానులు ఎవరికి అమ్ముతున్నారు? అనే విషయాలను ట్రాక్ చేసేలా పక్కా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ బోర్డు తీర్మానం చేసింది. ఈ సమాచారాన్ని పక్కాగా నమోదు చేస్తారు.ఆహార రంగంలో చికెన్ అమ్మకాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. అయితే చికెన్ విక్రయాల్లో భారీగా అవకతవకలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల విజయవాడలో పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో.. సంస్థ ఛైర్మన్ ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. పశుసంవర్ధక శాఖ కీలక అధికారులు సైతం పాల్గొన్నారు. గతంలో జరిగిన మాంసం మాఫియా అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అందులో భాగంగా ప్రతి చికెన్ షాప్ కచ్చితంగా లైసెన్స్ తీసుకోవాల్సిందేనని తీర్మానించారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మాంసం దుకాణాల క్రమబద్ధీకరణ పై దృష్టి సారించింది. మున్సిపాలిటీలో మాంసం దుకాణాలపై అకాస్మిక దాడులు చేసి అక్రమాలను అరికట్టాలని నిర్ణయించింది. హోటల్సు రెస్టారెంట్ల నిర్వాహకులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన చికెన్ షాపుల నుంచే మాంసం కొనుగోలు చేసేలా ప్రోత్సహించనుంది ఏపీ ప్రభుత్వం .సాధారణంగా పౌల్ట్రీ లో కోళ్లు పెరిగేందుకు స్టెరాయిడ్లు ఎక్కువగా వాడుతారు.

# సింహపురిలో సైనికుల తగువలాటలు

నెల్లూరు, అక్టోబరు 17, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జనసేన పార్టీ ప్రభావం అంతంత మాత్రమే. 2024 ఎన్నికలకు ముందు అప్పటి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి జనసేనను వీడి వైసీపీలోకి వెళ్లడంతో అప్పటి నుంచి పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గునుకుల కిషోర్, నూనె మల్లికార్జున యాదవ్, సుజయ్ బాబు, నలిశెట్టి శ్రీధర్, వంటి నాయకులు తప్ప చెప్పుకోదగ్గ నాయకులెవరూ ఆ పార్టీలో లేకుండా పోయారు. దీంతో జనసేన పార్టీ ప్రభావం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పెద్దగా కనిపించేది కాదు. ఉన్న నాయకులే ఏదో ఒక కార్యక్రమంతో జనాల్లోకి వస్తూ పార్టీని ఎంతో కొంత బలోపేతం చేయాలని ప్రయత్నించే వారు. జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో బలోపేతం దిశగా ముందుకెళ్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో జనసేన నేతల వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. జనసేన నేత, టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్‌ను టార్గెట్ చేసుకొని పార్టీలో మొదటి నుంచి ఉన్న నియోజకవర్గ ఇంచార్జ్‌లందరూ తిరుగుబాటు ఎగుర వేశారు. అజయ్ కుమార్ యాంటీ వర్గం అంతా ఏకమై ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తున్నారు.జిల్లాలో పార్టీని అజయ్ కుమార్ సర్వ నాశనం చేస్తున్నారని.. పార్టీని రోడ్డున పడేస్తున్నారని మండిపడుతున్నారు. తామందరం కష్టపడితే.. లాబీయింగ్ చేసి అజయ్ కుమార్ పదవి తెచ్చుకున్నారనేది ఆయన వ్యతిరేక వర్గం వాదన. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన నాయకులందరినీ పక్కన పెట్టేసి తన వర్గానికి చెందిన కొత్త వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని అజయ్ కుమార్ తీరును తప్పుబడుతున్నారు. అంతేకాక జనసేన నియోజకవర్గ ఇంచార్జిలకు పనులు చేయొద్దంటూ..మంత్రులకు, ఎమ్మెల్యేలకు అజయ్ కుమార్ సూచిస్తున్నారని ఆరోపిస్తున్నారు.పార్టీ అధికారంలోకి రావడానికి తామంతా కృషి చేస్తే.. తమ కష్టాన్ని అధిష్టానం దగ్గర తాకట్టు పెట్టి అజయ్ కుమార్ నామినేటెడ్ పదవి తెచ్చుకుని ఇలా చేస్తున్నారని విమర్శిస్తున్నారు. జిల్లాలో పార్టీ కోసం ఏనాడూ పని చేయకుండా, ఇప్పుడు పదవితో నెల్లూరుకు వచ్చి పార్టీలో గ్రూపులు కట్టి, గందరగోళానికి దారితీస్తున్నాడని ఫైర్ అవుతున్నారు. ఎన్నికల సమయంలోనే వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న గూడూరు వెంకటేశ్వర్లు సైతం అజయ్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారట. జిల్లాలో పార్టీని నాశనం చేస్తున్నారంటూ తీవ్ర విమర్శలు అప్ప ట్లో కలకలం రేపాయి. జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అజయ్‌పై విమర్శలు వచ్చాయి.వేములపాటి అజయ్‌కుమార్ మొన్నటి వరకు కూడా రాజకీయాల్లో పెద్దగా పరిచయం లేని వ్యక్తి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నాగబాబులతో సన్నిహిత సంబంధాలున్న వ్యక్తి. ప్రభుత్వంలో జనసేన భాగమైనప్పటి నుంచి..నెల్లూరు జిల్లాలో


అన్ని తానై వ్యవహరిస్తున్నారట. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనకు క్యాడర్ ఉంది. కోవూరు, వెంకటగిరి, ఆత్మకూరులో కూడా ఎంతో కొంత కార్యకర్తలు ఉన్నారు. ఆయా నియోజకవర్గాల్లో అజయ్ కుమార్ మరొక వర్గాన్ని ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.పవన్ కల్యాణ్, నాగబాబు దగ్గరికి ఎవరినీ పోనివ్వకుండా..అంతా తానే అన్నట్లు అజయ్ కుమార్ వ్యవహరిస్తున్నారట. ఇదే జనసేన పార్టీలో ముందు నుంచి పనిచేస్తున్న నేతలకు ఆగ్రహం తెప్పిస్తుందట. అజయ్ కుమార్‌ను కాదని ఎవరైనా పవన్ కల్యాణ్‌ను గానీ, నాదెండ్ల మనోహర్‌ను కానీ కలిస్తే వారిని దూరం పెట్టేలా వ్యవహరిస్తున్నారట. అందుకే నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు ఆధ్వర్యంలో..జనసేన నియోజకవర్గ ఇంచార్జ్‌లంతా ఒక్కతాటిపైకి వచ్చి దుమ్మెత్తిపోస్తున్నారట.కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలతో..అజయ్ కుమార్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ పార్టీ బలోపేతం చేయకుండా గ్రూప్‌లను ప్రోత్సహిస్తున్నారని మండిపడుతున్నారు. పార్టీ బలోపేతానికి ఒక్క కార్యక్రమం కూడా ఆయన చేయడం లేదట. సొంతంగా కార్యక్రమం చేసేవారిని సైతం అడ్డుకుని ఇబ్బంది పెడుతున్నారట. అజయ్ కుమార్ లాంటి వ్యక్తులు నెల్లూరు జనసేనలో ఉంటే పార్టీ ఎప్పటికీ బలోపేతం కాదని నేతలు అధి ష్టానానికి ఫిర్యాదు చేశారట. సింహపురి జన సైనికుల వివాదంపై పవన్ కల్యాణ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# ఇక రాఘవరెడ్డే...

ఒంగోలు, అక్టోబరు 17 ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో మాగుంట కుటుంబానికి మంచి పట్టుంది. మాగుంట కుటుంబం నుంచి వరసగా పార్లమెంటు సభ్యులుగా ఎన్నికవుతూ వస్తున్నారు. 2019 ఎన్నికల్లో మాగుంట శ్రీనివాసులు రెడ్డి టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయినప్పటికీ 2024 ఎన్నికల్లో తిరిగి పోటీ చేసి గెలుపొందారు. అయితే మాగుంట శ్రీనివాసులు రెడ్డి చేసిన ప్రకటనతో ఆయన వారసుడిని ఒంగోలు ప్రజలు ఎంతమాత్రం ఆదరిస్తారన్నది ఇప్పుడు ప్రశ్న. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు నియజకవర్గం నుంచి తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు. తాను రాజకీయంగా విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నానని, అందుకే రాఘవరెడ్డిని ఎన్నికల బరిలో నిలపాలని నిర్ణయించుకున్నట్లు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం చరిత్ర చూస్తే టీడీపీ గెలిచింది మూడు సార్లు మాత్రమే. మొత్తం ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గానికి పద్దెనిమిదిసార్లు ఎన్నికలు జరిగితే ఇక్కడ తెలుగుదేశం పార్టీ గెలిచింది మూడు సార్లు మాత్రమే. 1984లో టీడీపీ పార్టీ స్థాపించిన కొత్తలో బెజవాడ పాపిరెడ్డి ఇక్కడి నుంచి గెలుపొందారు. తర్వాత 1999 ఎన్నికల్లో టీడీపీ నుంచి కరణం బలరాం కృష్ణమూర్తి గెలిచారు. మూడో సారి 2024 ఎన్నికల్లో మాగుంట శ్రీనివాసులు రెడ్డి గెలుపొందారు. అంటే టీడీపీ కంటే ఇక్కడ కాంగ్రెస్, వైసీపీలే ఎక్కువ సార్లు విజయం సాధించాయి. దీనికి కారణం కూడా లేకపోలేదు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలో రెడ్డి సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉండటంతో టీడీపీకి అవకాశం తక్కువ సార్లు దక్కింది. .. ఇక మాగుంట సుబ్బరామిరెడ్డి 1991లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఆయన హత్య జరిగిన తర్వాత మాగుంట సతీమణి పార్వతమ్మ 1996లో ఎంపీగా ఎన్నికయ్యారు. ఇక 1998, 2004, 2009లో వరసగా మాగుంట శ్రీనివాసులురెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలిచారు. 2014లో టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2024 లో టీడీపీ నుంచి పోటీ చేసి గెలిచారు. అయితే వచ్చే ఎన్నికలలో మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించడంతో ఇప్పుడు వైసీపీ నుంచి తిరిగి వైవీ సుబ్బారెడ్డి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి వైవీని తట్టుకుని యువకుడు మాగుంట రాఘవరెడ్డి ఏమాత్రం నెగ్గుకొస్తారన్నది చూడాలి.ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి వచ్చే ఎన్నికల నుంచి ఇక తాను పోటీ చేయనని ప్రకటించారు. ఒంగోలులో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో ఆయనీ ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల నుంచి తన కుమారుడు రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు. ఈ ఎన్నికల్లోనే రాఘవరెడ్డి పోటీ చేయాల్సి ఉన్నా.. చంద్రబాబు ఆదేశాలతో తానే పోటీ చేశానని మాగుంట చెబుతున్నారు.మాగుంటకు ఇటీవల ఆరోగ్యం సరిగ్గా ఉండటం లేదు.గుండె ఆపరేషన్ కూడా చేయించుకున్నారు. అయితే ఆయన గత ఎన్నికల్లోనే పోటీ నుంచి వైదొలగాలనుకున్నారు. ఆయన కుమారుడ్ని లైన్ లోకి తీసుకు వచ్చారు. కానీ మాగుంట రాఘవరెడ్డి ఢిల్లీ లిక్కర్ స్కాంలో జైలుకు పోవడంతో సీన్ రివర్స్ అయింది. అప్రూవర్ గా మారి ఎలాగోలా బెయిల్ తెచ్చుకున్నారు కానీ.. ఎన్నికల సమయంలో ఆ వివాదం ఇంకా లైవ్ లోనే ఉంది. పైగా వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చారు. అందుకే మాగుంటతోనే పోటీ చేయించారు.మాగుంట సుబ్బరామిరెడ్డి ఒకప్పుడు ప్రకాశం, నెల్లూరు రాజకీయాల్లో కీలకంగా ఉండేవారు. నక్సలైట్లు ఆయనను హత్య చేయడంతో మాగుంట శ్రీనివాసులరెడ్డి రాజకీయాల్లోకి రావాల్సి వచ్చింది. వివాద రహితుడిగా పేరున్న ఆయన వైసీపీలో ఎంపీగా ఉన్న సమయంలో అనేక అవమానాలు ఎదుర్కొన్నారు.

# లోకేష్ మార్క్ ఎకోసిస్టమ్

విశాఖపట్టణం, అక్టోబరు 17 ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే అతి పెద్ద డేటా సెంటర్ రావడం సంచలనంగా మారింది. ఇష్టం లేని వాళ్లు అదో నిరర్థక పెట్టుబడి అంటున్నారు. భారీ రాయితీలు ఇచ్చారని అంటున్నారు. ఎవరి వాదన వారు చెబుతున్నారు. కానీ ఆ పెట్టుబడి ఎంత ముఖ్యమైనదో.. ఇండస్ట్రీ గుర్తించింది. అందుకే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌ను వారు చూస్తున్నారు. ఏపీలో వేగంగా సాగుతున్న మౌలిక సదుపాయాల నిర్మాణాలు, ఎకో సిస్టమ్ ఏర్పాటు వంటివి ముందు ముందు పెట్టుబడుల వెల్లువకు కారణం కాబోతున్నాయని ఇప్పటికే ఇండస్ట్రీ వర్గాల్లో స్పష్టత ఉంది.ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు పారిశ్రామిక వర్గాలకు మొదటి చాయిస్ గా మారింది. ఏపీ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలు అందర్నీ ఆకర్షిస్తున్నాయి. నిజానికి ఏపీకి రావాల్సిన అవసరం ఏ పారిశ్రామిక సంస్థకూ లేదు. ఎందుకంటే ఏపీకి మూడు వైపులా హైదరాబాద్, చెన్నై, బెంగళూరు ఉన్నాయి. ఆ నగరాలు ఉన్న మూడురాష్ట్రాలు



పారిశ్రామికంగా ఎంతో ముందు ఉన్నాయి. వాటి వైపు వెళ్లకుండా.. ఏపీకి పరిశ్రమల్ని తీసుకురాగలగడం చిన్న విషయం కాదు. కానీ పదహారు నెలల్లోనే అలాంటి సమస్యల్ని పరిష్కరించి ఏపీ పారిశ్రామిక వర్గాలను ఆకట్టుకుంటోంది.ఏపీతో చర్చలు జరిపేందుకు పెద్ద ఎత్తున పారిశ్రామికవర్గాలు ఆసక్తి చూపిస్తున్నాయి. గతంలో చర్చలు జరిపిన ఫాక్స్ కాన్ వంటి సంస్థలు ఇప్పుడు తమ పెట్టుబడుల ప్రణాళికల్ని వేగవంతం చేసేందుకు ముందుకు వస్తున్నాయి. గూగుల్ డేటా సెంటర్ కారణంగా అక్కడ తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు పెద్ద ఎత్తున ఇతర సంస్థలూ ముందుకు వస్తున్నాయి. కాగ్నిజెంట్ , యాక్సెంచర్ లాంటివే కాదు.. మధ్యస్థ ఐటీ కంపెనీలు కూడా పెద్ద ఎత్తున తమ కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నాయి.విశాఖలో నవంబర్‌లో జరగనున్న పెట్టుబడుల సదస్సులో పాల్గొనే .. ప్రపంచప్రసిద్ధ పారిశ్రామిక వేత్తల సంఖ్య గూగుల్ పెట్టుబడి కారణంగా పెరిగే అవకాశం ఉంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా సీఐఐ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ సదస్సు రాష్ట్ర పెట్టుబడుల చరిత్రను తిరిగరాసే అవకాశం ఉంది. అందు కోసం చాలా కాలం నుంచే ప్రభుత్వం కసరత్తు చేస్తోందిఐదు సంవత్సరాల్లో ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా నారా లోకేష్ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోంది. ఎంవోయూలు చేసుకుని టైంపాస్ చేయాలని ఆయన అనుకోవడం లేదు. నేరుగా ఎగ్జిక్యూషన్ కే ప్రాధాన్యం ఇస్తున్నారు. పనులు ప్రారంభించేలా ఒప్పందాలు చేసుకుంటున్నారు. అందుకే.. పెట్టుబడులు గ్రౌండింగ్ కోసం ఎదురు చూడాల్సిన పనిలేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. లోకేష్ మార్క్ ఎకోసిస్టమ్ ఏపీని పెట్టుబడుల స్వర్గధామంగా మార్చనుంది.

## రాధా... ఎందుకింత బాధ



విజయవాడ, అక్టోబరు 17 బెజవాడ నాయకుడు వంగవీటి రాధా రాజకీయంగా చాలా నష్టపోతున్నారు. ఇప్పటికే దశాబ్ద కాలం నుంచి ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు. ఆయన ఉన్న పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వంగవీటి రాధాకు ఎందుకో రాజకీయ పదవి దక్కడం లేదు. వంగవీటి రంగా కుమారుడిగా బలమైన కాపు సామాజికవర్గం నేతగా వంగవీటి రాధాకు సాధారణంగా పదవి వెతుక్కుంటూ రావాల్సి ఉంది. కానీ వంగవీటి రాధా విషయంలో మాత్రం అలా జరగడం లేదు. అందుకు కారణం కులం కార్డు ఇప్పుడు డైవర్ట్ అయిపోయిందంటున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎంట్రీతో వంగవీటి రాధాను పెద్దగా పట్టించుకోవడం లేదని ఆయన వర్గం నుంచే విమర్శలు వినిపిస్తున్నాయి.వంగవీటి రాధా ఇప్పటికే అన్ని పార్టీలూ మారారు. కాంగ్రెస్, ప్రజారాజ్యం, వైసీపీ, టీడీపీ ఇలా నాలుగు పార్టీలు మారిన వంగవీటి రాధాకు చివరకు పోటీ చేయడానికి కూడా స్థానం దక్కని పరిస్థితి నెలకొనడంతో ఆయన రంగా అనుచరుల్లో బాధ అంతా ఇంతా కాదు. వంగవీటి కుటుంబానికి ఇప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లో ఒక పేరు ఉంది. రంగా పేరుతో పాటు ఆయన విగ్రహాలు కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. రంగాను పేదల దేవుడిగా భావిస్తారు. కేవలం కాపు సామాజికవర్గానికి మాత్రమే కాకుండా రంగాకు అన్ని కులాల నుంచి అభిమానులు ఇప్పటికీ ఉన్నారు. కానీ వంగవీటి రాధా విషయంలో మాత్రం అది రివర్స్ అయిందంటున్నారు. రాధా కూడా పెద్దగా రాజకీయాలను పట్టించుకోకుండా తిరుగుతుండటం అనుచరులను కొంత అయోమయానికి గురి చేస్తుంది.. ఇక ఇటీవల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వంగవీటి రాధాను పిలిపించుకుని మాట్లాడారు. దీంతో వంగవీటి రాధాకు కూడా పదవి రెడీ అయిందన్న ప్రచారం జరిగింది. ఆయనను అందుకే లోకేశ్ పిలిచి మరీ మాట్లాడారంటున్నారు. వంగవీటి రాధా హైదరాబాద్ లో ఉంటే అమరావతికి పిలిచి పదవిపై లోకేశ్ హామీ ఇచ్చినట్లు సమాచారం. గంట సేపు ఇద్దరి భేటీ కొనసాగింది. అయితే ఇటీవల వంగవీటి రాధా తన కుమార్తె వేడుకకు సందర్భంగా కొడాలి నాని, వల్లభనేని వంశీ హాజరు కావడంతో టీడీపీ సోషల్ మీడియాలో కొన్ని నెగిటివ్ కామెంట్స్ కనిపించాయి. అయినా వంగవీటి రాధాను టీడీపీ వదులుకోదని, ఆయనకు పదవి గ్యారంటీగా దక్కుతుందని అంటున్నారు. చూడాలి ఏం జరుగుతుందో?

## నిబంధనలకు విరుద్ధంగా బాణాసంచా దుకాణాల నిర్వహణ

నూజివీడు,నూజివీడు పట్టణంలోని రెండు పెట్రోల్ బంకుల మధ్య బాణాసంచ దుకాణాలు ఏర్పాటుకు అధికారులు అనుమతి ఇవ్వడం వివాదాస్పదమయింది. నూజివీడు పట్టణంలో దీపావళికి బాణాసంచా దుకాణాలు ఏర్పాట్లకు సన్నాహాలు జరుగుతున్నాయి. అయితే పట్టణంలో బాణాసంచా దుకాణాలు ఏర్పాట్లకు తిరువూరు వెళ్లే రోడ్డులో రెండు పెట్రోల్ బంకుల మధ్యలో ఉన్న లారీ అసోసియేషన్ ఆఫీస్ లో పెట్టుకుంటామని నిర్వాహకులు తెలిపారు... ఈ విషయంపై గత పది సంవత్సరాల నుండి పట్టణంలోని ప్రజలు ట్రాఫిక్ సమస్య తోపాటు రెండు పెట్రోలు బంకల మధ్యలో ఏర్పాటు చేస్తే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని అనేక ఇబ్బందులు పడుతున్నారు... ప్రతి సంవత్సరం నిర్వాహకులు ఇకనుండి ఇక్కడ పెట్టమని అధికారులకు తెలుపుతూ మభ్యపెడుతున్నారు. అధికారులు బదిలీలపై వెళ్లడంతో నిర్వాహకులు ఆటలు సాగుతున్నాయి. అంతేకాకుండా నిర్వాహకులు లారీ అసోసియేషన్ ప్రాంగణాల ఏర్పాటు చేయడానికి దుకాణదారుల మధ్య వేలంపాటలు నిర్వహిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారు. వసూళ్లు చేసిన డబ్బులను నిర్వహణకు అధికారులకు ఇవ్వవలసి ఉంటుందని బహిరంగంగానే తెలుపుతున్నారు.. దీంతో అధికారులు మామూలుగా తీసుకుంటూ దుకాణాల ఏర్పాటుకు పర్మిషన్లు ఇస్తున్నారని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలో పర్మినెంట్ షాపులు మూడు ఉండగా వాటిలో కొన్ని దుకాణాలకు పర్మిషన్ రెన్యువల్ చేసుకోవలసి ఉండగా ఇప్పటివరకు కొన్ని షాపులు రెన్యూవల్ చేసుకోలేదని తెలుస్తుంది.. పర్మనెంట్ షాపులలో ఉండాల్సిన దానికంటే అధిక మొత్తంలో బాణాసంచా నిలువ ఉంచినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రాంగణంలో కాకుండా ఊరు బయట ఉన్న మార్కెట్ యార్డులో పెడితే ప్రభుత్వానికి ఆదాయం తో పాటు ప్రజలకు భద్రత ఉంటుందని స్థానికులు తెలుపుతున్నారు.




# అథ్లెటిక్స్ జోష్.. విజయం సాధించిన ఆనందంలో నేలను ముద్దాడిన అథ్లెట్

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 17 : హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం(జేఎన్ఎస్)లో 5వ ఓపెన్ నేషనల్ అండర్ -23 అథ్లెటిక్స్?? ఛాంపియన్‌షిప్‌లో రెండోరోజు అదే జోరు కొనసాగింది. గత రికార్డులను తిరగరాసేందుకు వరంగల్ కేంద్రంగా మారింది. విజయం సాధించిన అథ్లెట్లు వరంగల్ నేలను ముద్దాడుతూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. బంగారు పతకమే లక్ష్యంగా అథ్లెట్లు దూసుకెళ్లారు. మూడురోజుల పాటు జరిగే ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 937 మంది అథ్లెట్లు పాల్గొని ప్రతిభ కనబర్చారు. అథ్లెట్లు పలు ఈవెంట్లలో పాల్గొని పతకాలు సాధించారు. పోటాపోటీగా జరిగిన పోటీల్లో అథ్లెట్లు చిరుతల్లా దూసుకెళ్లారు. శుక్రవారం ఉదయం 20 వేల వాక్, ట్రిపుల్ జంప్, 1500, 110 మీటర్స్? హార్డిల్స్?, డిస్కస్త్రో, 100 మీటర్స్? హార్డిల్స్?, జావెలిన్ త్రో, 200 మీటర్స్? పరుగుపందెం, హైజంప్, పోల్ వాల్ట్ పోటీలు నిర్వహించారు. సాయంత్రం డిస్కస్త్రో, హైజంప్, షార్ట్‌పుట్ , పోల్ వాల్ట్, 100, 110 మీటర్స్? హార్డిల్స్?, 400, షార్ట్‌పుట్ , 200, లాంగ్ జంప్ , జావెలిన్ త్రో, 800, 1500 మీటర్స్? పరుగుపందెం పోటీలు నిర్వహించగా అథ్లెట్లు ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. తెలంగాణ అథ్లెటిక్స్?? అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు స్టాన్లీ జోన్స్?, తెలంగాణ అథ్లెటిక్స్?? అసోసియేషన్ ఛైర్మన్ వరద రాజేశ్వర్ రావు, రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, డీవైఎస్వో గుగులోతు అశోక్ కుమార్ , ములుగు జిల్లా అధ్యక్షుడు, రెజోనెన్స్? విద్యాసంస్థల ఛైర్మన్ రాజిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పగిడిపాటి వెంకటేశ్వర్ రెడ్డి ప్రతిభకనబర్చిన అథ్లెట్లకు మెడల్స్? అందజేసి అభినందించారు.



మాది రాజస్థాన్ రాష్ట్రం జైపూర్. నాన్న రాజ్ కుమార్ వ్యవసాయం చేస్తారు. అమ్మ శ్రవణి దేవి ప్రోత్సహంతో ఫస్ట్‌టైం 20 వేల వాక్‌లో బంగారు పతకం సాధించా. అండర్ -20 నేషనల్స్? బ్రాంజ్ మెడల్, రేస్వాక్ లో సిల్వర్ మెడల్, వరల్డ్? యూనివర్సిటీలో బ్రాంజ్ మెడల్ సాధించాను. వచ్చే ఒలంపిక్స్??లో భారత్‌కు బంగారు పతకం సాధించి తీసుకొస్తా. కోచ్ సీతారాం కఠోర శిక్షణ, పట్టుదలతో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం 6 గంటలు ప్రాక్టీస్ చేస్తున్నా. నాకు ప్రతిరోజు నెలకు 3 వేలు డైట్‌కు ఖర్చవుతుంది, నాన్న వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. స్పాన్సర్లు ముందుకువస్తే మరిన్ని పతకాలు తీసుకొస్తా. 20 వేల వాక్ సిల్వర్ మెడల్ సాధించాను. జారండ్‌లో జరిగిన నేషనల్స్?లో 10 వేల కిలోమీటర్ల వాక్‌లో బంగారు పతకం సాధించాను. తల్లిదండ్రుల స్ఫూర్తితో బంగారు పతకం తీసుకొస్తా. మా నాన్న జగత్ సింగ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అమ్మ మనోజ గృహిణి. సౌత్ అమెరికాలో జరిగిన అండర్ -20.. 10 వేల వాక్‌లో ఫస్ట్ ఉమెన్‌గా రికార్డు నమోదు చేశాను. ఇప్పటివరకు 12 బంగారు పతకాలు సాధించాను. 2028లో ఒలింపిక్స్??లో బంగారు పతకం తీసుకువడమే నా లక్ష్యం.

# స్టార్ క్రికెటర్ సతీమణికి మంత్రి పదవి



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా సతీమణి రివాబా జడేజాకు మంత్రి పదవి దక్కింది. 26 మందితో కూడిన కొంత మంత్రి వర్గాన్ని గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ శుక్రవారం ప్రకటించారు. రవీంద్ర జడేజా సతీమణి రివాబా జడేకు తొలిసారి మంత్రి పదవి దక్కింది. గురువారం సీఎం మినహా మంత్రులంతా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. పాత క్యాబినేట్‌లో ఆరుగురు మాత్రమే తమ పదవులను నిలబెట్టుకున్నారు. హోమ్ మినిస్టర్ హర్ష్ సంఘవి డిప్యూటీ సీఎంగా నియమితులయ్యారు. కొత్త కాబినేట్‌లో 20 మందికి కొత్తగా అవకాశం దక్కింది. కొత్త మంత్రులు ఈ రోజు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. 2019 మార్చిలో బీజేపీలో చేరిన రివాబా జడేజా.. 2022 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో జామ్‌నగర్ నార్త్ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైంది. తన ప్రత్యర్థి బిపేంద్రసిన్హ్ జడేజా(కాంగ్రెస్)పై 15వేల ఓట్ల మెజార్టీతో రివాబా జడేజా విజయం సాధించింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. రివాబా జడేజాకు వ్యతిరేకంగా రవీంద్ర జడేజా సోదరి నైనబా జడేజా, తండ్రి అనిరుద్ధ్ సిన్హ్ జడేజా ప్రచారం చేశారు. కానీ మామ, ఆడబిడ్డపై రివాబా జడేజానే పై చేయి సాదించింది. రవీంద్ర జడేజా కుటుంబం ఎన్నో తరాలుగా కాంగ్రెస్ పార్టీకి మద్ధతుదారులుగా ఉన్నారు. జామ్‌నగర్ నార్త్ నియోజకవర్గం నుంచి జడేజా సోదరి నైనబా జడేజా టికెట్ ఆశించింది. కానీ ఆమెకు టికెట్ దక్కలేదు. టీమిండియాకు దూరంగా ఉండి మరి జడేజా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. సతీమణి గెలుపులో కీలక పాత్ర పోషించాడు. ఇక 1990లో జన్మించిన రివాబా జడేజా.. మెకానికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసారు. ఆమె తండ్రి వ్యాపారవేత్త కాగా.. కాంగ్రెస్‌కు చెందిన హరి సింగ్ సోలంకి మేనకోడలు. 2016లో రవీంద్ర జడేజాను పెళ్లిచేసుకున్న రివాబా జడేజా.. 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు. ఎన్నికల అఫిడవిట్‌లో ఆమె ఆస్తుల విలువ రూ.97 కోట్లుగా పేర్కొన్నారు. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన జడేజా.. వన్డే, టెస్ట్‌ల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. ఇటీవల ముగిసిన న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. ఇంగ్లండ్ పర్యటనలోనూ మెరుగైన ప్రదర్శన చేశాడు.

# తెలుగు టాప్ హీరో ఇంటికి తిలక్ వర్మ..ఎందుకంటే!

టాలీవుడ్ టాప్ హీరో, మెగాస్టార్ చిరంజీవిని టీమిండియా స్టార్ బ్యాటర్, తెలుగు తేజం తిలక్ వర్మ కలిసాడు. మెగాస్టార్ అప్‌కమింగ్ మూవీ 'మన శంకర వర ప్రసాద్ గారు' షూటింగ్ సెట్స్‌లో చిరంజీవితో సమావేశమయ్యాడు. ఈ సందర్భంగా తిలక్ వర్మను చిరంజీవి సన్మానించాడు. ఆసియా కప్ 2025లో అసాధారణ ప్రదర్శనతో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించిన తిలక్ వర్మను చిరంజీవి ప్రత్యేకంగా అభినందించాడు. బిజీ షెడ్యూల్ మధ్య కూడా సమయం కేటాయించి టీమిండియా ఛాంపియన్‌ను చిరు ఆహ్వానించాడు. శాలువాతో సన్మానించడంతో పాటు పాకిస్థాన్‌తో ఫైనల్లో భారత్‌ను గెలిపించిన అనంతరం తిలక్ వర్మ చేసిన విజయనాదానికి సంబంధించిన ఫ్రేమ్‌ను బహుమతిగా అందించాడు. అభిషేక్‌ను 6 బంతుల్లోపే ఔట్ చేస్తా: పాక్ పేసర్ 'ఓవర్ కాన్ఫిడెన్స్'! అభిషేక్‌ను 6 బంతుల్లోపే ఔట్ చేస్తా: పాక్ పేసర్ 'ఓవర్ కాన్ఫిడెన్స్'! ఈ సన్మాన కార్యక్రమంలో మెగా స్టార్‌తో పాటు ఈ సినిమా హీరోయిన్ నయనతార, డైరెక్టర్ అనిల్ రావిపూడి, నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల పాల్గొన్నారు. తన ఫేవరేట్ హీరో ద్వారా సన్మానం అందుకోవడం చిరస్మరణీయ క్షణమని ఈ సందర్భంగా తిలక్ వర్మ చెప్పుకొచ్చాడు. పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ టీమిండియాను తిలక్ వర్మ అజేయ హాఫ్ సెంచరీతో గట్టెక్కించిన విషయం తెలిసిందే. ఈ ఇన్నింగ్స్‌తో తిలక్ వర్మ టాక్ ఆఫ్ ది నేషన్‌గా మారిపోయాడు. ప్రస్తుతం తిలక్ వర్మ హైదరాబాద్ తరఫున రంజీ క్రికెట్ ఆడుతున్నాడు. ఐదు టీ 20ల సిరీస్ కోసం అతను ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నాడు.



# శ్రీలంక పాలిట విలన్‌లా వరుణుడు.. వరుసగా మూడో మ్యాచ్ రద్దయ్యేనా..?



స్వదేశంలో జరుగుతున్న వన్డే వరల్డ్ కప్‌లో శ్రీలంక కు బోణీ కష్టాలు తప్పడం లేదు. సొంతగడ్డపై అదరగొడుతూ పాయింట్ల ఖాతా తెరవాలనుకుంటున్న లంకను వరుణుడు వెంటాడుతున్నాడు. ఇప్పటికే ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌తో జరిగాల్సిన మ్యాచ్‌లు వాన కారణంగా రద్దు అయ్యాయి. ముచ్చటగా మూడోసారి కూడా శ్రీలంక మ్యాచ్‌కు వర్షం అడ్డుపడింది. ఒకవేళ ఆట సాధ్యం కాకుంటే లంక కొంప కొల్లేరు అయినట్టే. ఎందుకుంటే.. ఇప్పటికే రెండు పాయింట్లతో సెమీస్ రేసులో వెనకబడిన చమరి ఆటపట్టు బృందానికి ఇది మింగుడుపడని విషయమే. కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో శుక్రవారం దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచిన చమరి ఆటపట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. లంక ఇన్నింగ్స్ 12 ఓవర్లు పూర్తి కాగానే వాన అందుకుంది. భారీగా చినుకులు పడడంతో అంపైర్లు ఆటను నిలిపివేశారు. అప్పటికీ లంక స్కోర్ 46ల2. కవిశ దిల్హారి(6), హర్షిత సమరవిక్రమ(5)లు అజేయంగా క్రీజులో ఉన్నారు. 4:15 గంటలకు వాన తెరిపినివ్వడంతో ఇరుజట్ల ప్లేయర్లు హమ్మయ్య అనుకున్నారు. కానీ, మేఘాలు దట్టంగా కమ్ముకోవడంతో ఆట సాధ్యమయ్యే పరిస్థితులు కనిపించడం లేదు. ఈ మ్యాచ్ కూడా వర్షార్పణం అయితే.. లంక కంటే దురదృష్టమంమైన జట్టు ఇంకోటి ఉండదేమో.

# రో-కో షోకు సిద్ధం కండి.. బీసీసీఐ



పెర్త్ : రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ.. ఆ ఇద్దరు మేటి బ్యాటర్లు అంతర్జాతీయ క్రికెట్ ఆడి ఏడు నెలలు అవుతోంది. ఐపీఎల్ ఆడి అయిదు నెలలు అవుతోంది. ఇప్పుడు ఆ స్టార్స్ ఇద్దరూ మళ్లీ గ్రౌండ్‌లోకి దిగుతున్నారు. ఆస్ట్రేలియాతో పెర్త్‌లో జరిగే తొలి వన్డే కోసం ఫుల్ ప్రిపేరయ్యారు. తమకు ఇష్టమైన వన్డే ఫార్మాట్‌లో చెలరేగేందుకు నెట్స్‌లో జోరుగా ప్రాక్టీస్ చేస్తున్నారు. క్రికెట్ ప్రేమికులను మళ్లీ కనువిందు చేసేందుకు ఆ ఇద్దరూ ప్రాక్టీస్ చేస్తున్న విజువల్స్‌ను బీసీసీఐ( తన సోషల్ మీడియాలో పోస్టు చేసింది. బ్యాక్ ఇన్ బ్లూస్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. కోహ్లీ సుమారు 40 నిమిషాల పాటు నెట్స్‌లో గడిపాడు. రాణా, అర్షదీప్‌తో పాటు లోకల్ బౌలర్లను ఎదుర్కొన్నాడు. టీమ్‌మేట్ రోహిత్ కూడా నెట్స్‌లో తీవ్రంగా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేవాడు. కోహ్లీ ఆడుతుంటే బంతి సౌండ్ మారుమోగింది. కానీ టైమింగ్ కోసం రోహిత్ కష్టపడినట్లు తెలుస్తోంది. చాలాసేపటి తర్వాత నెట్స్‌లోకి భారీ షాట్స్ కొట్టాడు రోహిత్. ఆదివారం రెండు జట్ల మధ్య తొలి వన్డే జరగనున్నది. ఆ మ్యాచ్‌లో రోకో పర్ఫార్మెన్స్ కోసం జనం ఎదురుచూస్తున్నారు. కోహ్లీ, రోహిత్ ఇద్దరు కలిసి సుమారు 600 వన్డేలు ఆడారు. ఈ సిరీస్‌తో వన్డే క్రికెట్‌కు ఆ ఇద్దరు స్టార్స్ వీడ్కోలు పలుకుతారేమో అన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఇది ఫేర్‌వెల్ సిరీస్ అని కొందరంటున్నారు.

# భారత్‌తో వన్డే సిరీస్.. ఆస్ట్రేలియా జట్టులోకి లబుషేన్

సిడ్నీ: ఆదివారం నుంచి ఆస్ట్రేలియా భారత్ మధ్య వన్డే సిరీస్ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. అయితే ఆస్ట్రేలియా జట్టులో ఓ మార్పు చోటుచేసుకున్నది. ఆసీస్ ఆల్‌రౌండర్ కెమరూన్ గ్రీన్ గాయపడ్డాడు. అతని స్థానంలో మార్నస్ లబుషేన్‌ను తీసుకున్నారు. తొలుత ప్రకటించిన వన్డే జట్టులో లబుషేన్‌కు చోటు దక్క లేదు. కానీ ప్రస్తుతం లబుషేన్ దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. అయిదు ఇన్నింగ్స్‌లో అతను నాలుగు సెంచరీలు చేశాడు. 50 ఓవర్స్ మ్యాచుల్లో అతను రెండు సెంచరీలు చేయడం గమనార్హం. గ్రీన్‌కు స్వల్ప స్థాయిలో గాయమైనట్లు ఎక్స్ రే ద్వారా తేల్చారు. కానీ యాషెస్ సిరీస్ రాబోతున్న నేపథ్యంలో అతనికి రెస్టు ఇచ్చేందుకు ఆసీస్ మేనేజ్మెంట్ సిద్ధపడింది. భారత్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు కెమరూన్ గ్రీన్‌ను పక్కనపెట్టేశామని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. కొన్ని రోజుల పాటు గ్రీన్ రెస్టు తీసుకోనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా చెప్పింది.






# సినిమా



# బావకు మెగా డాటర్ స్పెషల్ విషెస్!

మెగా కాంపౌండ్ నుండి వచ్చి సక్సెస్ రేట్ దక్కించుకున్న హీరోలలో మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ కూడా ఒకరు. యాక్సిడెంట్ తర్వాత పునర్జన్మ పొందిన ఈయన బ్రో సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చి ప్రేక్షకులను అలరించారు. ఆ తర్వాత వచ్చిన విరూపాక్ష సినిమాతో 100 కోట్ల క్లబ్లో చేరిన సాయి ధరంతేజ్ ఇప్పుడు సంబరాలు ఏటిగట్టు అనే సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధమయ్యారు. ఇదిలా ఉండగా ఈరోజు అనగా అక్టోబర్ 15 సాయి ధరంతేజ్ పుట్టినరోజు ఈ సందర్భంగా ఈ సినిమా నుండి అసుర ఆగమన అంటూ ఒక చిన్న గ్లింప్స్ రిలీజ్ చేశారు. మరోవైపు సాయి ధరంతేజ్ పుట్టినరోజు కావడంతో ఆయనకు అభిమానులు, సెలబ్రిటీలు, కుటుంబ సభ్యులు స్పెషల్ విషెస్ తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే మెగా డాటర్ నిహారిక కూడా ఒక స్పెషల్ పోస్ట్ పంచుకుంటూ బావకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసింది. తాజాగా తన ఇన్స్టాగ్రామ్ స్టోరీస్ లో "హ్యాపీ బర్తడే బావ ..ఐ లవ్ యూ " అంటూ రెడ్ హార్ట్ సింబల్ ని కూడా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక బావ కోసం మరదలు నిహారిక చెప్పిన ఈ స్పెషల్ విషెస్ మరింత వైరల్ గా మారిందని చెప్పవచ్చు. అంతేకాదు వీరిద్దరికీ సంబంధించిన ఒక ఫోటోని కూడా ఆమె షేర్ చేసింది. నిహారిక విషయానికి వస్తే.. హీరోయిన్ గా సక్సెస్ అవుదాం అనుకున్న ఈమెకు నిరాశే ఎదురయింది. దీంతో నిర్మాతగా మారి 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా నిర్మించి, నిర్మాతగా మంచి సక్సెస్ సొంతం చేసుకుంది. ఇప్పుడు మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.సంగీత్ శోభన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్ బ్యానర్ పై నిహారిక నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కూడా శరవేగంగా జరుగుతోంది. నిహారిక వ్యక్తిగత జీవిత విషయానికి వస్తే.. చైతన్య జొన్నలగడ్డను పెద్దల కోరిక మేరకు 2020 డిసెంబర్ 9న రాజస్థాన్లోని ఉదయపూర్ ప్యాలెస్ లో వివాహం చేసుకుంది. అయితే వివాహం జరిగిన మూడు సంవత్సరాలకే అనగా 2023 జూలై 5న విడాకులు తీసుకున్నట్లు ప్రకటించింది. భవిష్యత్తులో పెళ్లి చేసుకోవడంపై స్పందించిన ఈమె ఒక మంచి లైఫ్ పార్ట్నర్ దొరికితే మళ్ళీ ప్రేమలో పడే అవకాశం ఉందని చెప్పింది. అయితే అదే దిశగా అయితే ఆలోచించడం లేదు అని కూడా స్పష్టం చేసింది. అందులో భాగంగానే ప్రస్తుతం కెరియర్ పై ఫోకస్ పెట్టిన నిహారిక ప్రస్తుతం సినిమాలు నిర్మిస్తూ బిజీగా మారిపోయింది. సాయి ధరంతేజ్ విషయానికి వస్తే.. ప్రస్తుతం సంబరాల ఏటిగట్టు అనే సినిమాలో హీరోగా నటిస్తున్నారు. రోహిత్ కేపీ దర్శకుడిగా.. ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమాలో ఐశ్వర్య లక్ష్మి, జగపతిబాబు, సాయికుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ బడ్జెట్ తో మైథాలజీ టచ్ తో రాబోతున్న ఈ యాక్షన్ డ్రామా పై ఇప్పుడు అంచనాలు భారీగానే పెరిగిపోయాయి.






# రకుల్ మూవీ ట్రైలర్.. అది మిస్ అయినట్టుందే

సాధారణ సినిమాల కంటే సీక్వెల్ సినిమాలకు ఓ అడ్వాంటేజ్ ఉంటుంది. సీక్వెల్ గా వచ్చే సినిమాకు మొదటి నుంచి మంచి హైప్, ఎగ్జైట్‌మెంట్ ఉంటాయి. ఆ అడ్వాంటేజ్ ను వాడుకుని కొన్ని సినిమాలు సక్సెస్ గా నిలిస్తే మరికొన్ని సినిమాలు అంచనాలను అందుకోలేకపోతాయి. ఇప్పుడలానే ఓ సీక్వెల్ లక్ ను టెస్ట్ చేసుకోబోతుంది. అదే దే దే ప్యార్ దే2. దే దే ప్యార్ దే2 ట్రైలర్ రిలీజ్ అజయ్ దేవగన్, రకుల్ ప్రీత్ సింగ్, ఆర్ మాధవన్, గౌతమి కపూర్, మిజాన్ జాఫ్రి నటించిన ఈ సినిమా ట్రైలర్ తాజాగా రిలీజవగా, మేకర్స్ మరోసారి ఆడియన్స్ ను ఎంటర్టైన్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది. తాజాగా రిలీజైన దే దే ప్యార్ దే2 సినిమా ట్రైలర్ ఆశించిన దానికంటే సాఫ్ట్ గా అనిపించింది. ట్రైలర్ చూడగానే ఊహించిన రేంజ్ లో లేదనే ఫీలింగ్ కలుగుతుంది. ట్రైలర్ కు మిక్స్డ్ రెస్పాన్స్ అలా అని ట్రైలర్ బాలేదని కాదు, ట్రైలర్ లోని కొన్ని సీన్లు




కామెడీగా అనిపించాయి. కానీ అవేవీ సినిమాపై భారీ ఆసక్తిని రేకెత్తించేలా లేవు. బుద్ద మిల్ గయా అనే పాట ఉన్నప్పటికీ అది కూడా పూర్తి స్థాయిలో లేదు. దీంతో ట్రైలర్ చూశాక ఆడియన్స్ నుంచి మిక్స్డ్ రెస్పాన్స్ వస్తుంది. కొందరు అసలు నిజంగా ఇది సీక్వెల్ తీయాల్సిన సినిమానా అని కామెంట్స్ చేస్తుంటే మరికొందరు ట్రైలర్ ఫన్నీగా ఉందని కామెంట్ చేస్తున్నారు. మెటా రిఫరెన్స్ లు మరియు కొన్ని జోక్స్ ను ఇంకొందరు ఎంజాయ్ చేస్తే, ఓ వర్గం ఆడియన్స్ మాత్రం ట్రైలర్ లో ఎట్రాక్టివ్ గా ఉండే సాంగ్ ఏదీ లేదని అభిప్రాయ పడుతున్నారు. మొత్తానికి ట్రైలర్ చూశాక ఆడియన్స్ ఎగ్జైటింగ్ గా ఉన్నప్పటికీ, ట్రైలర్ మాత్రం పూర్తి స్థాయిలో ఆకట్టుకోలేదనే మాటే ఎక్కువగా వినిపిస్తుంది. ట్రైలర్ ఎలా ఉన్నా సినిమా ఆకట్టుకునే అవకాశమైతే లేకపోలేదు. టీ సిరీస్, లవ్ ఫిల్మ్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి ఈ సినిమా మొదటి సినిమా తరహాలో సక్సెస్ ను అందుకుంటుందా లేదా అనేది చూడాలి. కొంత కాలంగా సరైన సక్సెస్‌ల్లో లేని రకుల్ కు ఈ మూవీ అయినా సాలిడ్ కంబ్యాక్ ఇస్తుందేమో అని ఆమె ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# అసుర ఆగమనం.. గ్లింప్స్ తోనే కిక్కిచ్చిన సాయి ధరమ్ తేజ్!

మెగా సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ బ్రో సినిమా తరువాత చాలా గ్యాప్ తీసుకున్న విషయం తెలిసిందే. నటుడిగా ఎప్పటికప్పుడు కొత్తగా కనిపించే ప్రయత్నంలో ఉన్నట్లు అర్థమవుతుంది. విరుపాక్ష మొదటిసారి అతని మార్కెట్ ను వంద కోట్లకు చేర్చింది. ఇక నెక్స్ట్ రాబోయే సంబరాల ఏటి గట్టు మరింత కొత్తగా ఉండనున్నట్లు తెలుస్తోంది. పుట్టినరోజు సందర్భంగా పాన్ ఇండియా లాంగ్వేజెస్ లో రిలీజ్ అయిన 'సంబరాల ఏటి గట్టు' గ్లింప్స్ ఇప్పుడు టాలీవుడ్‌లో కొత్త చర్చకు దారి తీసింది. ఈ గ్లింప్స్ చూస్తుంటే, సాయి ధరమ్ తేజ్ నెవ్వర్ బిఫోర్ అనేలా ఒక రా అండ్ ఇంటెన్స్ పాత్రలో కనిపించబోతున్నాడని స్పష్టమవుతోంది. 'అసుర ఆగమనం' పేరుతో వచ్చిన ఈ గ్లింప్స్, సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ?సాయి ధరమ్ తేజ్ కెరీర్‌లో ఈ సినిమా ఒక కీలకమైన ప్రాజెక్ట్ కాబోతోంది. "ఒక మనిషి, ఒక భూమి, వాటిని బలంగా బంధించే రక్తం అలాగే బంధం." అనే కోట్‌తో విడుదలైన ఈ గ్లింప్స్, హీరో పాత్రకు, ఆ భూమికి, రక్త సంబంధానికి ఉన్న బలమైన బంధాన్ని సూచిస్తోంది. విజువల్స్ టెక్నికల్‌గా చాలా రిచ్‌గా కనిపిస్తున్నాయి. దర్శకుడు రోహిత్ కె.పి. ఈ సినిమాను ఒక విలేజ్ యాక్షన్ డ్రామాగా డిజైన్ చేస్తున్నప్పటికీ, అంతకుమించి అనేలా చూపించే ప్రయత్నం చేశారని అర్థమవుతోంది. ?'సంబరాల ఏటి గట్టు' గ్లింప్స్ చూస్తుంటే, సాయి ధరమ్ తేజ్ ఒక అసురుడి తరహాలో, భయంకరమైన లుక్‌లో కనిపిస్తున్నాడు. అతని కళ్లు, బాడీ లాంగ్వేజ్ చాలా ఇంటెన్స్‌గా ఉన్నాయి. అసుర ఆగమనం అంటూ ఒకే ఒక్క డైలాగ్ తో కిక్కిచ్చాడు. ఈ సినిమాలో హీరో పాత్రకు యాంగ్రీ ఎమోషన్ చాలా బలంగా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. సినిమాలోని కొన్ని విజువల్స్ చాలా కొత్తగా, హై క్వాలిటీతో ఉన్నాయి. ముఖ్యంగా, భారీ యాక్షన్ సన్నివేశాలు, భయంకరమైన బ్యాక్‌డ్రాప్ చూస్తుంటే, ఇది కేవలం యాక్షన్ ఫిల్మ్ మాత్రమే కాదు, బలమైన ఎమోషన్ కూడా ఉన్న కథ అని అనిపిస్తోంది.?ఈ సినిమాకు ఉన్న యాక్షన్ డ్రామాతో పాటు, ఎమోషన్ గనుక బలంగా క్లిక్ అయితే, 'సంబరాల ఏటి గట్టు' లాంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి రిజల్ట్స్ అందుకునే అవకాశం ఉంటుంది. దర్శకుడు రోహిత్, ఒక డిఫరెంట్ కథాంశాన్ని ఎంచుకున్నారని, దానికి తగ్గట్టుగా సాయి ధరమ్ తేజ్‌ను ఒక రస్టిక్ మాస్ పాత్రలో చూపించబోతున్నారని స్పష్టమవుతోంది. ఈ గ్లింప్స్ చూసిన తర్వాత, సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి.?ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తుండటంతో, ప్రొడక్షన్ వాల్యూస్‌కు ఎక్కడా రాజీ పడలేదని అర్థమవుతోంది. ఐశ్వర్య లక్ష్మి వంటి నటి ఇందులో భాగం కావడం కూడా సినిమాపై అదనపు బలం. గ్లింప్స్ విడుదలైన తర్వాత, సాయి ధరమ్ తేజ్ ఫ్యాన్స్ నుంచి, అలాగే సాధారణ ప్రేక్షకుల నుంచి మంచి రియాక్షన్స్ అందుతున్నాయి.




# సుధీర్ బాబు 'జటాధర'.. సరైన పార్టీ సాంగ్ వచ్చేసింది!

టాలీవుడ్ నవ దళపతి సుధీర్ బాబు ఇప్పుడు జటాధర మూవీతో మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటి వరకు కెరీర్ లో వైవిధ్యమైన కంటెంట్ తో అనేక సినిమాలు చేసి తన నటనతో మెప్పించారు. ఇప్పుడు డివోషనల్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న జటాధరతో నవంబర్ 7వ తేదీన వరల్డ్ వైడ్ గా సందడి చేయనున్నారు సుధీర్ బాబు. అయితే జటాధర మూవీపై ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలు నెలకొన్నాయి. మేకర్స్ రిలీజ్ చేసిన కంటెంట్.. సూపర్ రెస్పాన్స్ అందుకుంటోంది. ఇప్పటి వరకు వచ్చి అప్డేట్స్ అందరినీ ఆకట్టుకోగా.. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు. సినిమా నుంచి వరుస అప్డేట్స్ ను విడుదల చేస్తున్నారు. మ్యూజికల్ జర్నీలో భాగంగా రెండు సాంగ్స్ రిలీజ్ చెయ్యగా.. రీసెంట్ గా మూడో సాంగ్ అప్డేట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. వేడిని పెంచండి.. ట్రెండ్ సెట్ చెయ్యి పిల్లోడాతో ఉత్సాహంగా ఉండటానికి సిద్ధంగా ఉండమని చెప్పారు. పార్టీ సాంగ్ పేరుతో మూడో సింగిల్ ప్రోమో విడుదల చేయగా.. మ్యూజిక్ లవర్స్ తోపాటు ఆడియన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఫుల్ లిరికల్ సాంగ్ ను తీసుకొచ్చారు. "పార్టీ సాంగ్ ఆఫ్ ది ఇయర్ కోసం ట్రెండ్ సెట్ చేశాం. ట్రెండ్ సెట్ చేయ్ పిల్లోడా ఇప్పుడు అందుబాటులో ఉంది" అని తెలిపారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ చేయ్ పిల్లోడా సాంగ్ వైరల్ గా మారింది. ఫుల్ జోష్ లో ఉన్న సాంగ్.. అందరినీ ఆకట్టుకుని నెట్టింట దూసుకుపోతోంది. బ్యాచిలర్ గా ఎన్నాళ్లింకా.. కిస్ కాచే పట్టరా.. చాలు ఇంకా సింగిల్ లైఫ్.. మింగిలౌదాం పదరా... అంటూ సాగుతున్న పాటలో ముద్దుగుమ్మ శ్రేయ శర్మ తన లుక్స్ తో అదరగొట్టారు. హుషారుగా ఉన్న మ్యూజిక్ కు హీట్ పుట్టించే రేంజ్ లో స్టెప్పులతో మైమరపించారు. సుధీర్ బాబు.. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్స్ లో అదిరిపోయారు. తన స్వాగ్ అండ్ స్టెప్పులతో అలరించారు. ట్రెండ్ సెట్ చేయరా పిల్లోడా సాంగ్ కు గాను శ్రీ మణి అందించిన లిరిక్స్ ను రాయిస్ ఽ జైన్ – సామ్ కంపోజ్ చేశారు. సింగర్స్ స్ఫూర్తి జితేందర్, రాజీవ్ రాజ్ తమ గాత్రంలో ప్రాణం పోశారు. ఓవరాల్ గా సాంగ్ అయితే సిల్వర్ స్క్రీన్ పై అదిరిపోయేలా ఉండనుందని అర్థమవుతోంది. మరి హిందీ, తెలుగు భాషల్లో మరికొద్ది రోజుల్లో రిలీజ్ కానున్న జటాధరలో మూడో సింగిల్ ఎలా ఉంటుందో వేచి చూడాలి.



Edited, Printed, Published and Owned by KASHAPAGA SAHITYA, and Printed at THANMAYEE PRINTERS, D.No. 17-2-539,Shop No.7&8,Saidabad,Hyderabad,Telangana and Published at: H.No. 18-7-731, Gowlipura, Chatrinaka, Hyderabad-500053, Telangana.Editor: KASHAPAGA SAHITYA. "RNI No.TELTEL/2015/64243. Cell:7671859219 E-mail Id: iyyalatelangana@gmail.com